సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 20 జూలై 2024 | పేజీలు 14

### భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్‌లో
# జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 8500292992, 08554-220009
- ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలో రానున్న రోజులలో భారీ వర్షాలు పడే ఆవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విపత్తు నిర్వహణ సంస్థ తెలియజేసిందని, కావున ప్రజలందరూ నీటి ప్రవాహముల దగ్గరగా ఉన్నపుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాల నేపథ్యం లో అనంతపురం కలెక్టరేట్ లో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 8500292992, 08554-220009 ను ఏర్పాటు చేశామన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వర్షాల వేళ ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో పిడుగుపాటుకు ఆవకాశం ఉంటుందని, కావున చెట్లు కింద, చెట్ల సమీపములో,

మిగతా 3లో



# చంపాలనుకుంటున్నారు!

- పొట్టిరవిని దూరం చేయడం అందులో భాగమే..
- మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని, ఆయన కుమారుడిని తక్షణం రాష్ట్ర బహిష్కరణ చేయాలి
- మా కుటుంబాలను ఇబ్బందికి గురి చేసిన ప్రతి అధికారిని జైలుకు పంపాలి
- ఆర్టీవో, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు నేను సిద్ధం
- జెసి ప్రభాకర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నాకోసం, మా కుటుంబాల కోసం ఏ పనైనా చేసే నా ప్రధాన అనుచరుడు పొట్టి రవిని జిల్లా బహిష్కరణ అంటూ నా నుండి దూరం చేసి, నా ప్రత్యర్థులను నియోజవర్గంలో ఉంచడం చూస్తే నన్ను చంపాలనుకుంటున్నారు అన్నది స్పష్టంగా అర్థం అవుతుంది అంటూ తాడిపత్రి జేసీ ప్రభాకర్ రెడ్డి మీడియా సాక్షిగా శుక్రవారం సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా ఆయన తనకు తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, గత ఐదేళ్ల కాలంలో తాడిపత్రిని నాశనం చేసిన కేతిరెడ్డి పెద్దారెడ్డిని రాష్ట్ర బహిష్కరణ చేయాలని పిలుపునిచ్చారు. తన అనుచరుడు పొట్టి రవీంద్రారెడ్డిని 5 ఏళ్ల పాటు జిల్లా బహిష్కరించి తనను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. అక్రమ కేసులు బనాయించి ఇష్టానుసారంగా

మిగతా 2లో




# రవి లోడ్ ఎత్తాలి!!




నాకు వారు తెలుసు.. నాకు వీరు తెలుసు... అంటూ అడ్డమైన పనులకు మంచి పేరున్న నాయకులను వాడేస్తూ, జాతీయ పార్టీల నాయకుల అండదండలు తమకున్నాయని గొప్పలు చెబుతూ ఆఖరికి చిన్నబాబు, పెద్దబాబు పేర్లను కూడా వాడేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి ఓ ముఖ్య స్థానిక ప్రజా ప్రతినిధి పేరును విరివిగా వాడేసి కరువు జిల్లా అనంతలో అక్రమాస్తులు బాగా పోగు చేసుకునే వారిని వలవేశారు. అది కూడా ఆషామాషి వల కాదండోయ్ ఫారిన్ మద్యం, అందమైన వల రాణులతో విదేశాల్లో ఎంజాయిమెంట్.



**రాప్తాడు, మేజర్ న్యూస్ :** ఇంకేమీ కావాలి అనంతలో బాగా బలిసిన వారికి. మూడో కంటికి తెలియకుండా వారి అక్రమాస్తులకు అన్నీ మేము చూసుకుంటాము అంటూ భరోసా ఇస్తూ బరితెగింపు వ్యవహారాలతో పలువురు ప్రముఖ డాక్టర్లు, పోలీస్ అధికారులు, బాగా ఉన్న రాజకీయ నాయకుల నల్లధనాన్ని హా హా హా సిటీలో పెట్టించేశాడు. అన్నీ నేను చూసుకుంటాను మీ అక్రమస్తులకు నేను గ్యారెంటీ అంటూ అభయమిచ్చిన ఆ రవి.. వ్యవహారం **'నేటి దినపత్రిక సూర్య"** దెబ్బకు బెడిసి కొట్టినట్లు తెలిసింది. దాదాపు నల్లధనం 100 కోట్లకు పైబడి వెలసిన హా..సిటీ కి సంబంధించి వరుసగా ఎంతో సాహసోపేతంగా కథనాలను మేజర్ న్యూస్ ప్రచురించింది.

04



- ఆరోపణలకు చెక్ పెట్టేలా దర్యాప్తు నిఘా షురూ
- ఏ క్షణమైనా ఐటీ, జిఎస్టి దాడులకు అవకాశం
- అడకత్తెరలో పడిన అక్రమాస్తిపరులు
- ఏసీబీ డీజీ స్థాయిలో ఫిర్యాదులకు పలువురు రంగం సిద్ధం
- ఇప్పటికే ఓ ప్రజా సంఘం నాయకుడు జిల్లా కలెక్టర్, ఎస్పీ దృష్టికి



ఉమ్మడి అనంతపురము జిల్లా డీసీవో కార్యాలయం

## కౌన్సిలింగ్ లేకుండా ఇదవ తరగతిలో 116 సీట్లు భర్తీ

అర్ఫన్, సెమిఅర్ఫన్ పిల్లలకు సీట్లు
- ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల సిఫార్సులకు సీట్లు
- వారందరూ జిల్లా కలెక్టర్‌తోనే అనుమతులు తెచ్చుకున్నారంటున్న డీసీవో
- బ్రాగ్ సెట్ పరీక్ష రాసి మెరిట్ ఉన్న విద్యార్థులకే సీట్లు ఇచ్చాం : డీసీవో

**ఉమ్మడి అనంతపురము జిల్లాలో ఉన్న 16 అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో 116 సీట్లు కౌన్సెలింగ్ లేకుండా భర్తీ చేశారు. అయితే 116 సీట్లు కూడా అర్ఫన్, సెమి అర్ఫన్ పిల్లలకు, ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల సిఫార్సులు చేసిన విద్యార్థులకు కలెక్టర్ అనుమతితోనే భర్తీ చేయడం గమనార్హం.**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**అంబేద్కర్ గురుకులాల్లో ఈ విద్యా సంవత్సరంలో 5వ తరగతి ప్రవేశాలకు మొదటి, రెండవ, మూడత విడతల్లో కూడా రాష్ట్ర కార్యాలయం అధికారులే మెరిట్ లిస్ట్ విడుదల జిల్లా కార్యాలయానికి పంపించారు. ఆ లిస్టు ప్రకారమే జిల్లాలో డీసీవో ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి మెరిట్ అభ్యర్థులకు సీట్లు ఇచ్చారు. మూడవ విడతలో 21 మార్కులకు కటాఫ్ జరిగింది. అయితే 21 మార్కులు వచ్చిన విద్యార్థులకు క్యాస్ట్ ర్యాంకు ఎక్కువ రావడంతో పక్కన ఉన్న కడప జిల్లాలో సీట్లు ఇచ్చారు. ఆ తరువాత జిల్లాలో ట్రాన్స్‌ఫర్‌కు అవకాశం అడిగిన జిల్లాలో సీట్లు లేవని డీసీవో కార్యాలయ చెబుతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు చెబుతున్నారు. అయితే డీసీవో గురుకుల పాఠశాలల్లో ఖాళీలు ఏర్పడితే నాల్గోవ విడతలో తదుపరి మెరిట్ లిస్ట్‌లో మార్కులు, ర్యాంకుల ఆధారంగా సీట్ల భర్తీ చేయడం జరుగుతుందని, మెరిట్ లేని విద్యార్థులకు సీట్లు ఇవ్వమని డీసీవో పదేపదే చెబుతూ వచ్చారు. అయితే డీసీవో మూడవ విడత కౌన్సిలింగ్ తరువాత గురుకుల పాఠశాలల్లో ఐదవ తరగతిలో ఎన్ని ఖాళీ సీట్లు ఉన్నాయి అనేది ఎక్కడ అధికారికంగా ప్రకటించలేదు. ఈ క్రమంలోనే ఉమ్మడి జిల్లాలోని ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల సిఫార్సులు, దళిత సంఘాల సిఫార్సులు

మిగతా 2లో



# సత్యసాయి జిల్లాను అభివృద్ధి పథంలో ఉంచాలి

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ఉంచేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్. చేతన్ ఆదేశించారు శుక్రవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలో పలు శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఏపీఐఐసి,పరిశ్రమల శాఖ, చేనేత జౌళి, పర్యాటక శాఖల అధికారులతో ప్రస్తుతం జిల్లాలో ఆయా శాఖల ద్వారా జరుగుతున్న ప్రగతి మరియు అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపనలో భాగంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి నిబంధనల మేరకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారానే జిల్లా ప్రగతి సాధిస్తుందన్నారు.

మిగతా 3లో

## శాకంబరి అలంకరణలో
# దర్శనమిచ్చిన అనంత ఈశ్వరి మాత



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : ఆషాడ మాసం శుక్రవారం పురస్కరించుకుని నగరంలోని శ్రీ అనంతేశ్వరి మాత భక్తులకు శాకాంబరి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి పలువురు మహిళలచే సరే సమర్పించారు. లలిత సహస్రనామ పారాయణం, కుంకుమార్చన, సుగంధ పుష్పాలతో అష్టోత్తర నామావళి అర్చన చేయించారు. మధ్యాహ్నం 12.30 గంటలకు మహా మంగళహారతి అనంతరం అన్న ప్రసాద వినియోగం గావించారు. కార్యక్రమంలో జూటూరు అరవింద్, వైస్ ప్రెసిడెంట్ రత్నగిరి దేవరాజ్, విశ్వనాధ్, ప్రసాద్, భాను, మల్లికార్జున, లక్ష్మీనారాయణ, సుబ్బారావు, నాగభూషణం, చెన్నకేశవులు, గోపి పలువురు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ ఇన్చార్జ్ విసి సుదర్శన్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన తెలుగు యువత



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంచార్జ్ ఉపకులపతిగా నియమితులైన ఆచార్య సుదర్శన్ రావును తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, రాష్ట్ర అధికార ప్రతినిధి లక్ష్మీనరసింహ, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, యువ గళం నాయకులు నవీన్, హేమంత్ తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. గతంలో జరిగిన అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకొని యూనివర్సిటీని అభివృద్ధి పథంలో నడుపుతూ పేద విద్యార్థులకు న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# కోడలిని వేధించిన కేసులో అత్త, మరొకరికి 3 సంవత్సరాల జైలు శిక్ష

### అనంతపురం నాల్గవ ఏడిజె కోర్టు తీర్పు వెలువరింపు

### దర్యాప్తు అధికారి, ఏపిపి, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : కోడలను వేధించిన కేసులో అత్త, మరొకరికి 3 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ అనంతపురం నాల్గవ ఏడిజె కోర్టు తీర్పు వెలువరించింది. దర్యాప్తు అధికారి, ఏపిపి మరియు కోర్టు కానిస్టేబుళ్లను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అభినందించారు. వివరాలు... తాడిపత్రి మండలం యర్రగుంట గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డితో ప్రత్యూషకు వివాహమయ్యింది. పెళ్లి సందర్భంగా రూ. 3 లక్షల నగదు, 16 తులాల బంగారు కట్నంగా ముట్టజెప్పారు. వీరి సంసారం 3 సంవత్సరాలు సాఫీగా సాగింది. అనంతరం భర్త విదేశాలకు వెళ్లిపోయాడు. అప్పటి నుండి అత్త లక్ష్మీదేవి, ఈమెతో సహజీవనం చేస్తున్న నాగార్జునలు ప్రత్యూషను వేధింపులకు గురి చేశారు. రూ. 2 లక్షలు అదనపు కట్నం తేవాలని డిమాండ్ చేస్తూ తీవ్ర ఇబ్బందులు పెట్టారు. ఈక్రమంలో 2017 సంవత్సరంలో ప్రత్యూష ఫిర్యాదు చేయడంతో తాడిపత్రి అర్బన్ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఏఎస్సై రామచంద్రారెడ్డి కేసు నమోదు చేయగా... ఎస్సై శివప్ప దర్యాప్తు చేపట్టి కోర్టుకు చార్జిషీటు దాఖలు చేశారు. అన్ని కోణాల్లో విచారించిన అనంతపురం ఏడిజె కోర్టు జడ్జి శోభారాణి గారు నిందితులిద్దరికీ 3 సంవత్సరాల జైలు శిక్ష, కొంత మొత్తం ఫైన్ వేశారు. నిందితుల శిక్ష పడేలా కృషి చేసిన ఏపిపి సుజనను మరియు దర్యాప్తు అధికారులను, మరియు కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుళ్ సొరెడ్డిలను జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అభినందించారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సమక్షంలో పార్టీలోకి చేరిన దేరంగుల ఉదయ్ కిరణ్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్** : భారతీయ జనతా పార్టీ శుక్రవారం విజయవాడలో రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో జిల్లా అధ్యక్షులు సంధి రెడ్డి, శ్రీనివాస్, గుర్రం సూర్యనారాయణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిఎం మహేశ్వర, ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆధ్వర్యంలో గుంతకల్లు నుంచి జాతీయ ఓబీసీ అధ్యక్షులు దేరంగుల ఉదయ్ కిరణ్‌ని, వారి అనుచరులను బిజెపి పార్టీలోకి చేరడం జరిగింది. దేరం గుల ఉదయ్ కిరణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లా, గుంతకల్ వాస్తవ్య లు. బిసి వడ్డెర కులానికి చెందిన వారు. బిసి కులాల హక్కులతో పాటు, మంచి సామా జిక కార్యక్రమాలను అమలు చేయటంలో అగ్రగామిగా ఉన్నాడు. వీరు ఏ రాజకీయ పార్టీలో చేరితే, ఆ పార్టీకి కొండంత బలం చేకూరుతుంది. దేరంగులను బిజెపి తమ పార్టీలోకి ఆహ్వానించడం శుభ పరిణామం. బిసిల ఓట్లు బిజెపికి రావటానికి ఇది ఎంతో దోహదం చేస్తుంది. ఒక బలమైన బిసి నాయకుడిని బిజెపి చేర్చుకోవటం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిజెపి ఎదగటానికి ఇది ఉపకరిస్తుందని, టిడిపి, బిజెపి, జనసేన కూటమికి కూడా ఇది ఉపయోగపడుతుందని పలువురు తెలిపారు.

## కౌన్సెలింగ్ లేకుండా
# ఐదవ తరగతిలో 116 సీట్లు భర్తీ

▸▸ మొదటి పేజీ తరువాయి

సీట్లు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి,డీసీవో కార్యాలయానికి వినతులు వెలువెత్తాయి. అర్ఫన్, సెమి అర్ఫన్ పిల్లలు కూడా కలెక్టరేట్‌లో స్పందనకు అనేక మంది వచ్చి వినతిపత్రాలు అందచేశారు. జిల్లా కలెక్టర్ కూడా స్పందించి అర్ఫన్, సెమి అర్ఫన్ ఆర్జీలను, ప్రజాప్రతినిధుల సిఫార్సులు, దళిత సంఘాల సిఫార్సులను ఒకసారి పరిశీలించి నిబంధనల ప్రకారం సీట్లు ఇచ్చే అవకాశాన్ని, సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని డీసీవోకు సూచించారు. దీంతో డీసీవో కూడా నాల్గోవ విడత సీట్ల భర్తీ చేయలేదు. కలెక్టర్ సూచనల మేరకుఉద్యోగులు ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, దళిత సంఘాల సిఫార్సులు, అర్ఫన్, సెమి అర్ఫన్ పిల్లల నుంచి ఐదవ తరగతి ప్రవేశాల కోసం వచ్చిన ధరఖాస్తులన్ని పరిశీలించారు. మొత్తం 116 ఖాళీ సీట్లకు ఐదవ తరగతి బ్రాగ్ సెట్ పరీక్ష రాసి 21 మార్కుల నుంచి 15 మార్కుల వచ్చిన విద్యార్థులనే దళిత సంఘాలు, రాజకీయ సిఫార్సులు, అర్ఫన్, సెమి అర్ఫన్ పిల్లలను మెరిట్ లిస్ట్ ఆధారంగా తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు ఆమోదంకు పంపారు. 116 సీట్ల భర్తీ పారదర్శకంగా జరిగాయా, ఎన్ని సీట్లు అర్బన్, సెమి అర్ఫన్‌లు ఇచ్చారు, రాజకీయ సిఫార్సులు ఎన్ని, దళిత సంఘాల సంఘాల సిఫార్సులు ఎన్ని ఇచ్చారు అనే దానిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే 116 సీట్లకు కౌన్సిలింగ్ నిర్వహించి 21 మార్కులు దగ్గర కటాఫ్ అయి తదుపరి మెరిట్ లిస్ట్‌లో ఉన్న విద్యార్థులకు సీట్లు ఇచ్చి ఉంటే నిజమైన మెరిట్ అభ్యర్థులకు న్యాయం జరిగి ఉండేది. ప్రస్తుతం కొంత మంది విద్యార్థులకు 21 మార్కులు వచ్చి కడప జిల్లాలో ప్రవేశం పొందిన విద్యార్థులు సొంత జిల్లాలో సీట్లు రాకపోగా, సిఫార్సులతో 15,16,18,19, మార్కులు వచ్చిన విద్యార్థులకు సొంత జిల్లాలో సీట్లు దక్కాయి. చివరకు కడప జిల్లాలో సీట్లు పొందిన విద్యార్థులు ట్రాన్స్‌ఫర్ కింద అనంతపురము జిల్లాకు సీట్ల కోసం అడిగిన కూడా ఇక్కడ సీట్లు లేవని డీసీవో, కార్యాలయ అధికారులు చెబుతున్నారని విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారు. దీంతో మూడవ విడత కౌన్సిలింగ్ తరువాత గురుకులాల్లో ఐదవ తరగతిలో ఖాళీ సీట్లను ప్రకటించకుండా 116 సీట్ల భర్తీకి కలెక్టర్‌కు ఫైల్ పంపడంపై కూడా అనేక విమర్శలు వెలువెత్తుతున్నాయి.

## వారందరూ కలెక్టర్‌తో అనుమతులు తెచ్చుకున్నారు
### - డీసీవో ఏ.మురళీకృష్ణ



ఉమ్మడి అనంతపురము జిల్లాలో 16 గురుకులాల్లో ఐదవ తరగతి ఖాళీ సీట్లకు నేను స్వతహాగా ఒక్క సీటు కూడా మెరిట్ లేకుండా ఏ విద్యార్థికి ఇవ్వలేదు. రాజకీయ నాయకులు, దళిత సంఘాల నాయకులు కలెక్టర్ వద్దనే అనుమతులు తెచ్చుకు న్నారు. అర్ఫన్, సెమి అర్ఫన్ పిల్లలు కూడా కలెక్టర్‌కు ఇచ్చిన వినతులకే పరిశీలించి సీట్లు ఇచ్చాం.ఐదవ తరగతిలో మూడవ విడత కౌన్సిలింగ్ తరువాత ఖాళీ అయిన116 సీట్లు కూడా కలెక్టర్ ఆమోదంతో ఇచ్చాం. ఇందులో విద్యార్థులకు వచ్చి మెరిట్ మార్కులు, ర్యాంకు ఆధారంగా 46 మందికి, అర్ఫన్, సెమి అర్ఫన్ పిల్లలకు 20 సీట్లు, ఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, దళిత సంఘాల సిఫార్సు చేసిన విద్యార్థుల మెరిట్ ఆధారంగా 54 సీట్లు ఇచ్చాం. ఎక్కడ కూడా సీట్ల భర్తీలో అవకతవకాలు జరగలేదు. పారదర్శకంగా నిర్వహించాం.

## విద్యుత్ శాఖ ఎస్ఈ గా సంపత్ కుమార్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

అనంతపురం విద్యుత్ శాఖ ఎస్ ఈ ( సూపరింటెండింగ్ ఇంజనీర్) గా సంపత్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె సంతోష్ రావు అధికారిక ఉత్తర్వులు ఇచ్చారు. ఇదివరకు ఇక్కడ పనిచేస్తున్న సురేంద్ర సెలవు పై ఉండడంతో ఆయన స్థానంలో సంపత్ కుమార్ ను నియమించారు.

## ఘనంగా ఆషాడ మాస పూజలు



**పామిడి, మేజర్ న్యూస్** : పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం ఆషాడ మాస పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణిదీప వర్ణన పూజ చేపట్టారు. తొమ్మిదిమార్లు 33 రకాల పూలతో ఈ పూజలు చేశారు. వాసవి, లలిత అష్టోత్తర పూజులు, కుంకుమార్చన అనంతరం గీతాలాపన గావించారు. వాసవి మాతృ మండలి వారు ఆషాడ మాస గోరింటాకు ఉత్సవాలు చేపట్టారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు పంచిపెట్టారు.

## ఆమిద్యాల గ్రామంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం

**ఉరవకొండ, మేజర్న న్యూస్** : డెంగ్యూ, మలేరియా, డయేరియా, చికెన్ గునియా లాంటి విష జ్వరాలు ప్రబలకుండా ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఒక్కరూ దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ కార్యదర్శి కె మహబూబ్ బాషా తెలిపారు. శుక్రవారం డ్రైడే, ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా పంచాయతీ కార్యదర్శి గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు చర్యలు చేపట్టారు. గ్రామ పరిధిలోని ప్రధాన రహదారుల వెంబడి పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని గ్రీన్ కంబాసిదర్ల చేత తొలగింప చేశారు. రోడ్డుకు అడ్డంగా పెరిగిపోయిన కంప చెట్లు, మురుగునీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న పూడికను జెసిబితో తొలగించారు. మురికినీటి కాలువల వద్ద పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించేందుకు చర్యలు చేపట్టారు. మురికి నీటి నిల్వలు వద్ద దోమల వ్యాప్తి నివారణకు అబ్బేట్ ద్రావణాన్ని పిచికారి చేయించారు. దోమల వ్యాప్తి నివారణకు ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు.



## నేడు మండల సర్వసభ్య సమావేశం

**పామిడి, మేజర్ న్యూస్** : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి మండల శాఖాధికారులు, జడ్పీటీసీ, ఎం పీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరవ్వాలని ఆయన కోరారు.

## విఠోబస్వామికి హనుమద్ వాహన సేవ



**పామిడి, మేజర్ న్యూస్** : పట్టణంలోని శ్రీ రంగసుభేఫిర్కా భగవాన్ దాస్ విఠోబ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మో త్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం స్వామి వారికి అభిషేకములు, అర్చనలు, హెూమాలు, పూర్ణాహుతి చేపట్టారు. మంగళవాయిద్యాల నడుమ భజనలు చేస్తూ ప్రత్యేకంగా అలంకరించిన హనుమద్ వాహనంపై విఠోబస్వామి వారిని పట్టణ పురవీధుల గుండా ఊరేగిం చారు. ఊరేగింపులో పలువురు భక్తులు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చున్నారు. సాయంత్రం గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈఓ క్రిష్ణయ్య, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సబ్సిడీతో కంది విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి : ఎఓ స్వాతి

**గుంతకల్లు అర్బన, మేజర్ న్యూస్** : రైతు సేవా కేంద్రాలలో సబ్సిడీతో కంది విత్తన విక్రయం జరుగుతుందని గుంతకల్లు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో సబ్సిడీ తో కంది విత్తనాల (ఎల్ఆర్‌జి-52) కొరకు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని గుంతకల్లు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ కె స్వాతి తెలియచేశారు. ఇప్పుడు ఆన్లైన్ యాప్ సోమవారము 22-07-2024తో ముగుస్తున్నందున, ఆ తేదీ లోపల కావలసిన రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోని వారి సంభందిత రైతు సేవా కేంద్రాలలో తీసుకోవాలని తెలియచేశారు. కంది విత్తనాల 4కేజీల బ్యాగ్ పూర్తి ధర రూ.559.2లు ఇందులో సబ్సిడీ రుసుము రూ.167.76లు పొగ రైతు చెల్లించవలసిన రుసుము రూ.391.44లు. ఈ అవకాశం మన గుంతకల్లు మండల రైతులు వినియోగించుకోవాలని ఎఓ సూచించారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో నిష్పక్షపాతంగా ఎన్నికలు..



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం కోర్ట్ రోడ్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థి దశలో జరిగే ఎన్నికలను ఏజీఎం సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ ఎన్నికలలో ఏజీఎం సుబ్బారెడ్డి ముందుగా తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలో నాయకత్వ లక్షణాలు కలిగిన వారిని తోటి విద్యార్థులు తమకి నాయకుడిగా ఎంచుకుంటారు. ఈ ప్రక్రియలో తమ నాయకుడి ద్వారా పాఠశాలలో ఏ చిన్న సమస్యనైనా ప్రిన్సిపల్ దగ్గర చర్చించడంతో పరిష్కరించుకోవచ్చు. విద్యార్థి దశలో నాయకత్వ లక్షణాలు ఉండడం వలన భవిష్యత్తులో కూడా సులువుగా సాధించుకోవచ్చు అని తెలిపారు. పాఠశాల ఆవరణలో ఎన్నికల ప్రక్రియ విద్యార్థినీ విద్యార్థుల ఉత్సాహం తో కోలాహలంగా జరిగింది. కార్యక్రమంలో ప్రిన్సిపల్ తబస్సుం ఏవో గోపాల్ కోఆర్డినేటర్ ఇర్ఫాద్ దీన్లు సిరాజుద్దీన్ అప్పలనాయుడు. పి ఈ టి లు. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

▸▸ మొదటి పేజీ తరువాయి

టవర్స్ దగ్గర ఉండరాదన్నారు. ఉరుములు, మెరుపులు వచ్చే సమయంలో ఎలక్ట్రికల్/ఎలెక్ట్రానిక్ వస్తువులు, మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, విద్యుత్ తీగలకు, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

# అభివృద్ధి పథంలో ఉంచాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

తద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా పెద్ద సంఖ్యలో ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తెస్తే వాటి పరిష్కారం కోసం చర్యలు చేపడతామన్నారు. పిఎంఈజిపి పథకం వివరాలు, ఏపీఐఐసీ కి సంబంధించి భూసేకరణ, భూ సమస్యలు, ఖాళీ ప్లాట్ల వివరాలు తదితర అంశాలపై చర్చించారు. పర్యాటక శాఖకు సంబంధించి ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ఉన్న పర్యాటక ప్రదేశాలను అన్ని విధాల తీర్చిదిద్దాలని ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 22 పర్యాటక శాఖకు సంబంధించిన ఆస్తులు 14 ప్రాంతాలలో ఉన్నాయని, ఇందులో 11 ప్రాంతాలలో పలు అభివృద్ధి జరుగుతున్నాయని, వందమందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. పర్యాటక అభివృద్ధి పనులు, ఆదాయ మార్గాలు తదితర అంశాలలో దృష్టిని సారించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి పెండింగ్ పనులను పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చేనేత శాఖకు సంబంధించి ముద్ర రుణాలు, క్లస్టర్ పథకం, చేనేత పెన్షన్లు, సమర్థ శిక్షణ , జాకార్డ్ వీవింగ్ శిక్షణ, రాయితీలు, ఉత్పత్తులు, మార్కెటింగ్, ఆప్కో ప్రోత్సాహకాలు తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఏపీఐఐసి జోనల్ మేనేజర్ సోనీ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి చాంద్ భాషా, చేనేత జోలి శాఖ అధికారి రమేష్, జిల్లా పర్యాటకశాఖ అధికారి జయ కుమార్ పాల్గొన్నారు.

# వనమహోత్సవం

## -తల్లి పేరు మీద ఒక చెట్టు కార్యక్రమం నిర్వహించిన అటవీ అధికారులు

తాడిపత్రి మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కార్యక్రమం తల్లి పేరు మీద ఒక చెట్టు నాటాలని నిర్ణయం వరకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతుంది. ఇందులో భాగంగా పుట్లూరు మండలం కుమ్మనమల గ్రామంలో సచివాలయ



ఆవరణంలో శుక్రవారం చెట్లు నాటి అటవీ శాఖ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు జి వెంకటరమణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ కె.శ్రీదేవి, పంచాయతీ సెక్రెటరీ పెద్దన్న , సచివాలయం సిబ్బంది మరియు అటవీశాఖ అధికారులు జి.వెంకటరమణ, గయాజుద్దీన్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతి కుటుంబానికి వంద రోజుల ఉపాధి కల్పించాలి

## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలంలోని టేకు లోడు పంచాయతీ, నల్ల బొమ్మలపల్లి సమీపంలో వడకలపల్లి నుండి మూడు కిలోమీటర్ల వరకు మారెమ్మ గుడి వరకు రోడ్డుకిరువైపులా ఉపాధి కూలీలు గుంతల త్రవ్వి కార్యక్రమంలో కూలీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన. జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్క సద్వినియోగం చేసుకోవాలని సుస్థిర ఆస్తులు ఏర్పాటుకు గ్రామీణ ప్రాంతాల్లో మన్నికైన ఆస్తులు సృష్టించడానికి ప్రజలకు ఈ చట్టం ఎంత ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉన్నదని తెలిపారు. దినసరి కూలీలు పనులకు పట్టణాలకు వలసలు పోకుండా గ్రామీణ ప్రాంతాలలోనే జరిగే ఉపాధి పనులు మీకు ఎంతగానో ఉపయోగపడతాయని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించడం జరుగుతూ ఉందని కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని పేదల కోసం సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాలన్నారు. అధికారులు ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మరలా మూడు నెలల తర్వాత క్షేత్రస్థాయిలో నా పర్యటన ఇక్కడ ఉంటుందని ఆహ్లాద కరమైన వాతావరణంలో చెట్లు ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామ పిడి విజయేంద్ర ప్రసాద్ ఎంపీడీవో రామ్ కుమార్, ఏఓ, ఉపాధి సిబ్బంది మరియు కూలీలు ఉన్నారు.

# పంచాయితీ సాధారణ సమావేశం వాయిదా

## పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనివార్య కారణాల వలన 2024 జూలై 20వ తేదీన జరగాల్సిన ఉరవకొండ మేజర్ పంచాయతీ సాధారణ సమావేశం ఆనివార్య కారణాల వలన వాయిదా వేస్తున్నట్లు ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి ఏ. గౌస్ సాహెబ్ తెలిపారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శి సమావేశం వాయిదాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జూలై 20 తేదీన జరగాల్సిన సాధారణ సమావేశాన్ని ఇదే నెల 24వ తేదీన జరిపేందుకు నిర్ణయించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. నేటి సాధారణ సమావేశాన్ని గ్రామ సర్పంచ్ లలిత అనారోగ్యంతో అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. తదుపరి సమావేశానికి పంచాయతీ గౌరవ సభ్యులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఏ. గౌస్ సాహెబ్ కోరారు.

# సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

## వైద్యాధికారి డాక్టర్ తేజస్వి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : విద్యార్థులు చదువుతో పాటు తమ ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ తేజస్వి తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కమలపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం డాక్టర్ తేజస్వి సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా, ఇతర కీటక జనిత వ్యాధుల పట్ల విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విష జ్వరాలు సోకకుండా ప్రతి ఒక్కరు దోమల వ్యాప్తి నియంత్రణకు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత అలవర్చుకోవాలని సూచించారు. అతిసార కేసులు ప్రబలకుండా శుభ్రతతో కూడిన ఆహారం, నీరు తీసుకోవడం మేలన్నారు. ప్రతిరోజు భోజనానికి ముందు, మల విసర్జన తరువాత రెండు చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలని చెప్పారు. అతి సార సోకకుండా ఓఆర్ఎస్ ద్రావణాన్ని, జింక్ మాత్రలను తీసుకోవాలని తెలిపారు. విష జ్వరాలు ప్రబలకుండా విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం ఉషా మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి సుధా మాధురి, లక్ష్మీకాంతమ్మ, ఆశా కార్యకర్తలు గౌతమి, మంగమ్మ, 104 సిబ్బంది రాము, నటరాజ్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నారు.





# మాయమాటలతో నమ్మించి మోసం

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఘటన

## ఆలస్యంగా వెలుగు చూసిన వైనం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లో మాయ మాటలతో నమ్మించి మోసం చేసిన ఘటన ఆలస్యంగా వె లుగు చూసింది. బాధితురాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నా యి. జిల్లాలోని గార్లదిన్నె మండలం బాటలో కొత్తప ల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ అనే మహిళ గత వారం రోజుల క్రితం అనారోగ్య కారణంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చేరింది. ఆమెకు గత శనివారం శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. గురువారం ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసేందుకు వైద్యులు ప్రణాళికలు సిద్ధం చేశారు. దీంతో ఆమెకు ఎక్స్ రే తీసుకురమ్మని ఆమెను సంబంధిత విభాగానికి పంపారు. దీంతో ఆమె ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఎక్సరే విభాగానికి వెళ్ళింది. అక్కడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తాను విధులు నిర్వహిస్తున్నానని హడావుడి చేశాడు. మీరు ఏ కులం వారు అని ఎక్కడ ఉంటారు అని ఆమె పూర్తి వివరాలను తెలుసుకున్నాడు. ఆసుపత్రి అంతా తనే చూసుకుంటానన్నట్లు ఆమె ముందు బిల్డప్ కొట్టాడు.

లైట్లు వేసి ఉన్నారని ఫ్యాన్లు తిరుగుతున్నాయని ఇక్కడ ఇంత మంది ఎన్నుకున్నారంటూ వారిపై ఎగిరి గంతు లేసాడు. ఆసుపత్రి అంతా తానే చూసుకుంటానని ఆమెకు తెలిపాడు. తన పేరు సుబ్బరాయుడు అని తన కుమారుడు సాయికి మంచి సంబంధం ఉంటే చెప్పాలని తన కుమారుడికి వివాహం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానంటు నమ్మబలికాడు. దీంతో తమకు తెలిసిన వారు ఉన్నారని ఆమె తన వెంట తీసుకెళ్లింది. అనంతరం ఎక్సరే తీసుకునే సమయంలో డబ్బులు పెట్టుకోరాదని తనకు ఇస్తే తిరిగి అందిస్తానని ఆమెతో నమ్మబలికాడు. దీంతో అతని మాయమాటలను నమ్మిన సదరు మహిళ అతనికి తన వద్ద ఉన్న ఎనిమిది వేల నగదును అందజేసింది. దీంతో కొద్దిసేపటి తర్వాత ఆమె వచ్చి చూడగా ఆ పరిసరాల్లో అతను మాయమయ్యాడు. చేసేది లేక ఆమె గురువారం సాయంత్రం నగరంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేసింది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మోసాలకు నిలయంగా చోరీలకు అణువుగా మారింది. నిత్యం ఇక్కడ చోరీలు జరగడం పరిపాటిగా మారింది.

తనలా ఎవరు మోసపోకూడదని ఆమె కన్నీటి పర్యంతమవుతూ శుక్రవారం మధ్యాహ్నం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తన గోడును చెప్పుకుంది. తనకు న్యాయం చేయాలంటూ అధికారులను వేడుకున్న ఎవరు పట్టించుకోవడం లేదంటూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది.



# శాంత్రి భద్రతల పరిరక్షణకు మా సహకారం ఎప్పుడూ ఉంటుంది

**తప్పు చేస్తే.. ఏ పార్టీ వారైనా చర్యలు తీసుకోండి**

**నూతన ఎస్పీ, డీఐజీలతో ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికాలి**

**ఇద్దరు అధికారులతో మర్యాదపూర్వక భేటి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** శాంతి భద్రతల పరిరక్షణకు మా సహకారం ఎప్పుడూ ఉంటుందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అన్నారు. జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మురళీకృష్ణతో పాటు అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషిని వారు కలిశారు. ఎమ్మెల్యే, ఎంపీతో పాటు జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, జనసేన నాయకుడు అంకె ఈశ్వరయ్యలు ఇద్దరు అధికారులు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ముందుగా వారికి ఎమ్మెల్యే, ఎంపీ పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్ తో పాటు జిల్లాలోని పలు అంశాల గురించి చర్చించారు. జిల్లా కేంద్రంలో ఎప్పుడూ ప్రశాంత వాతావరణం ఉండాలని.. ఇందుకు మా సహకారం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. తప్పు ఎవరు చేసినా.. పార్టీలకతీతంగా చర్యలు తీసుకోవచ్చన్నారు. దీంతో పాటు నగరంలో ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ తో పాటు ఇతర వాటి గురించి కొన్ని అంశాలను ఎమ్మెల్యే దగ్గుపాటి డీఐజీ, ఎస్పీల దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ నియోజవర్గ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, వడ్డెర సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు వడ్డే వెంకట్, టిఎన్టీయూసి జిల్లా అధ్యక్షుడు పోతుల లక్ష్మినరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# చంపాలనుకుంటున్నారు!

మొదటి పేజీ తరువాయి

వ్యవహరించి తనను, తన కుటుంబాన్ని పూర్తి ఇబ్బందులకు గురిచేసిన గత ప్రభుత్వానికి తాను సవాల్ విసురుతున్నానని తెలిపారు. అధికారంలోకి వచ్చిన తర్వాత తనపై అనుచిత వ్యాఖ్యలు చేసి, ఆర్థికంగా, రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసిన కేతిరెడ్డి ఫ్యామిలీ సభ్యులను రాష్ట్ర బహిష్కరణ చేయాలంటూ పిలుపునిచ్చారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆయన ఇద్దరు కుమారులను కూడా రాష్ట్ర బహిష్కరించాలన్నారు. తనపై అక్రమ కేసులు బనాయించిన పోలీసులు, ఆర్టీవో అధికారుల వద్ద తాను న్యాయం కోసమే పోరాటం చేసే తేల్చుకుంటానని స్పష్టం చేశారు. డిటిసి కార్యాలయం ఎదుట అదే విధంగా వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో తాను స్వయంగా వెళ్లి తన అనుచరులతో కలిసి పెద్ద ఎత్తున నిరసనను వ్యక్తం చేస్తానన్నారు. తనకు తన కుటుంబానికి రాజకీయంగా, ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడ్డామని,అధికారులతో పాటు రాజకీయ నాయకుల అండదండలతో వారు ఇష్టానుసారంగా వ్యవహరించారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తనకు ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన వారిని ఎవరిని వదిలిపెట్టనని ఆయన సవాలు విసిరారు. తాను చేసిన తప్పిదం ఏమిటని ప్రశ్నించారు. తాను ఎలాంటి తప్పిదాలు చేయకపోయినా కేవలం రాజకీయ కక్షతో తనను ఇబ్బందులకు గురి చేశారన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజల కోసం పాటుపడే కుటుంబం తమదని అయితే పోలీసులు, ఆర్టీవో అధికారులు గత ప్రభుత్వ అండదండలతో ఇష్టానుసారంగా వ్యవహరించారన్నారు. తనపై పెట్టిన అక్రమ కేసులతో వారు చేసిన తప్పిదాలకు శిక్ష అనుభవించక తప్పదని హెచ్చరించారు. తన ప్రధాన అనుచరుడు పొట్టి రవీంద్రారెడ్డిని ఏ విధంగా అయితే జిల్లా నుంచి బహిష్కరించి తమ రాజకీయ పబ్బం గడుపుకున్నారు నేడు తాను చెప్పిన విధంగా కేతిరెడ్డి పెద్దారెడ్డి తో పాటు అతని కుమారులను కూడా జిల్లా నుంచి బహిష్కరించి తీరాలని ఆయన స్పష్టంగా గట్టిగానే మీడియా ఎదుట అందరికీ తెలిసేలా చెప్పారు.

# బడి బస్సులు భద్రమేనా?

**ఫిట్నెస్ పై తలెత్తుతున్న అనుమానాలు...**

**నామ మాత్రపు తనిఖీలకే పరిమితమైన ఆర్టీవో అధికారులు...**

**ఆందోళన చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు...**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** బడి బస్సులు భద్రమేనా.. ఈ అనుమానాలు ముందు నుంచి తొలచివేస్తున్నా... తాజాగా అనంతపురం వికలాంగుల కాలనీలోని ఎస్ ఆర్ కె పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రయాణిస్తున్న బస్సు రాప్తాడు మండలం ఎర్రగుంట వద్ద ప్రమాదానికి గురి కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులను మరింత ఆందోళనకు గురి చేస్తోంది. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ 50 మందికి పైగా విద్యార్థులు ప్రయాణించే బస్సును నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగింది. సర్వజన ఆస్పత్రి క్యాజువాలిటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామాంజనేయులు ఇంత మద్యం సేవించిన వ్యక్తి బస్సు ఎలా నడిపాడని ఆశ్చర్యం వ్యక్తం చేయడం గమనార్హం. విద్యార్థుల అదృష్టమో... తల్లిదండ్రులు చేసుకున్న పుణ్యమో కానీ.. గాయాలతో విద్యార్థులు బయటపడ్డారు కాబట్టి సరిపోయింది. లేకపోతే ఈ అనర్థానికి ఎవరు బాధ్యత వహిస్తారు..? డ్రైవర్ పర్ఫెక్ట్ గా ఉన్నాడా లేదా.. స్కూల్ బస్ కండిషన్ ఏవిధంగా ఉందన్న ఆందోళన ఇప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులను పిడిస్తోంది. ఈ ఘటనకు కారకులైన డ్రైవర్ తో పాటు విద్యార్థుల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్సార్ కే పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాల్సిందే. ఆర్టీవో అధికారులు నామ మాత్రపు తనిఖీలకే పరిమితమైన ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్టీవో అధికారులు ఫిట్నెస్ లేని విద్యా సంస్థల బస్సులను చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి..

**- ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి పల్లి పృథ్వి..**



ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫిట్నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తక్షణమే ఆర్టీవో అధికారులు తనిఖీ చేసి ఫిట్నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి. లేని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని పృథ్వి హెచ్చరించారు.

## కండిషన్ లో లేకపోయినా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఆర్టీవో అధికారులు : జనసేన విద్యార్థి విభాగం సిద్దు..



ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల బస్సులు అత్యధిక సంఖ్యలో కండిషన్ లో లేకపోయినా.. ఆర్టీవో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అనేకమంది డ్రైవర్లకు లైసెన్సులు లేకుండా నడుపుతున్నారని చెప్పిన అధికారులు పట్టించుకునే పరిస్థితుల్లో లేరు. ఇప్పటికైనా ఆర్టీవో అధికారులు స్పందించి విద్యార్థుల కు రక్షణ కల్పించాలని జనసేన విద్యార్థి విభాగం తరఫున డిమాండ్ చేస్తున్నాం.

## లైసెన్సులు లేకపోయినా.. 60 సంవత్సరాలు దాటినా డ్రైవర్లుగా పెట్టుకుంటున్నారు.. : విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి సి.వి వినోద్ కుమార్..



స్కూల్ బస్సు నడిపే డ్రైవర్ కు కొన్ని నిబంధనలు ఉంటాయి. అలాంటి వాటిని ధన దాహం పట్టుకున్న విద్యాసంస్థల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. తక్కువ జీతానికి వస్తారు కదా అని లైసెన్స్ లేకపోయినా..60సంవత్సరాలు వయసు పైబడినా.. విద్యాసంస్థలు డ్రైవర్లుగా నియమిస్తు న్నాయి. తక్షణమే స్కూల్ బస్సు డ్రైవర్ల అర్హతను పరీక్షించాలని వినోద్ డిమాండ్ చేశారు.

## ఎస్ ఆర్ కె పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి.. : బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిసీ సురేష్ యాదవ్..



విద్యార్థుల ప్రాణాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్ ఆర్ కె విద్యాసంస్థల యాజమాన్యంపై తక్షణమే ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి. ఉదాసీనంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ, ఆర్టీవో అధికారులు కూడా ఈ ఘటనకు బాధ్యులే.

# హా హా హా...సిటీలో రవి లోడ్ ఎత్తాలి!!

మొదటి పేజీ తరువాయి

దీంతో ఒకానొక స్థాయిలో జిల్లా స్థాయిలో దర్యాప్తు నిఘా అధికారులు ఎందుకు పట్టించుకోలేదు అన్నదానిపై క్లారిటీ ఇస్తూ ఈ నల్లధనానికి సంబంధించి ఏపీ ఇంటెలిజెన్స్ ఆరా తీస్తున్న కారణంగానే తెర పైన ఉన్న ఆ వెంచర్ కు సంబంధించిన ప్రధాన సూత్రధారుడు రవి అనే వ్యక్తి ఎంతో చాకచక్యంగా ఆ అక్రమ నల్లధనం అంతా లోడ్ ఎత్తి ఉడాయించాలనే భావన లో ఉన్నట్లు తెలిసింది. “నేటి దినపత్రిక సూర్య” లో ప్రచురించిన వరుస కథనాలు





### ఆ కథనాలను ఒకసారి పరిశీలిస్తే...

రాప్తాడు నియోజకవర్గం , కక్కలపల్లి రూరల్ గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నంబర్ 248 -1బి, 248-1సీ, 248-1డి, 248-2, 248- 3 ఎ, 248-3 బి, 248 -3సి, 248-4, 249- 2ఎ, 249- 2బి, 249- 3ఎ, 249-3బి, 249- 4, 249-5 బి, 249-6, 249- 7, 250-2, 250-3, 252-4ఎఅండ్4బి, 252 -5ఎ లలో దాదాపు 100 ఎకరాలకు పైగా వెలసిన ఈ హా..సిటీ లో పలువురు పోలీసు అధికారులు, పలువురు ప్రముఖ ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ వైద్యులు , పలువురు రాజకీయ నాయకులతో పాటి పలు ప్రభుత్వ శాఖలకు చెందిన అధికారులు ప్రభుత్వానికి చూపని రూ, కోట్లాది రూపాయలు ఆ హా”సిటీలో ప్లాట్లు, విల్లాలు కొనుగోలుకు కేటాయించారు. ఇదే విషయాన్ని వారి పేర్లు ప్లాట్ నెంబర్లతో పాటి విల్లాలను స్పష్టంగా మేజర్ న్యూస్ అందరికీ అర్థమయ్యేలా వివరించింది పలు డాక్యుమెంట్స్ పొందుపరిచి పలు కథనాలు ప్రచురించింది. అయితే చర్యలు తీసుకోవాల్సిన జిల్లాలోని దర్యాప్తు, నిఘా సంస్థల వ్యవహార శైలి కంటి తుడుపు చర్యలకే పాలకుల వత్తిళ్ల కారణంగా పరిమితం కావడాన్ని గమనించిన మేజర్ న్యూస్ ఉన్నతంగా ఏపీ స్థాయిలో ఇంటెలిజెన్స్ అధికారులు ఆరా తీసేలా చొరవ చూపింది. మేజర్ న్యూస్ నేటి దినపత్రిక ప్రచురించిన కథనాలు... జూన్ 28న హా హా హా.. సిటీ పలు బ్యాంకుల్లో మాయా రుణాలు!, జూన్ 25 ఆట కదా కేశవా...! జూలై 2న రూ. 100 కోట్ల నల్లధనంపై ఏపీ ఇంటెలిజెన్స్ ఆరా!, జూలై 10న అందరూ దొంగలే!, హా సిటీలో ఉలిక్కిపడ్డ వైద్యులు అంటూ పలు కథనాలను ఎంతో సాహసోపేతంగా ప్రభుత్వానికి రూ.కోట్లలో జరుగుతున్న నష్టాన్ని, ప్రభుత్వ ఆదాయపన్ను, జీఎస్టీ శాఖలకు ముసుగేసి సంపాదించుకుంటున్న వక్రమార్కుల అక్రమస్తులను ప్లాట్ నెంబర్లు విల్లాలతో పాటు సర్వే నంబర్లను బహిర్గతం చేశాము. ఎవరీ చందు? 724,725 విల్లాలు నిన్న మొన్నటి వరకు పలువురు డాక్టర్లు, పోలీసు అధికారులకు సంబంధించిన రూ, కోట్ల రూపాయలు విలువైన ప్లాట్లు, విల్లాలు స్పష్టంగా తెలియజేశాము.. డాక్టర్ల పేర్లను ఓ ఐదు మందివి కూడా స్పష్టంగా తెలియజేశాము. ఇదంతా ఒక ఎత్తు అయితే హా..సిటీ లోని 724, 725 విల్లాలో స్పష్టంగా చందు అనే పేరు కనిపిస్తుంది. అసలు ఎవరీ ఈ చందు. ఎలాంటి మొత్తాలు చెల్లించకుండా ఆయన పరం రూ. దాదాపు 9 కోట్లు విలువ చేసే ఆ విల్లాలు ఎలా సొంతం చేసుకున్నాడు. అన్నది కూడా పూర్తి సమగ్ర సమాచారంతో మరో కథనంలో తెలియజేస్తాము. వారిలో అక్రమాస్తుల్లో జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన కొందరు డాక్టర్లు, పోలీసు అధికారులు వీరే అంటూ బాహాటంగా కంటికి కట్టినట్లు చూపించాం. ఓ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్లాట్ నెంబర్ హా సిటీలో 628, మరో సర్కిల్ ఇన్స్పెక్టర్ 603, ఓ డి.ఎస్.పి 660 ప్లాట్లు విల్లాలు రూ, కోట్లు పోసి కొనుగోలు చేశారు. అదేవిధంగా డాక్టర్లు హృదయ హాస్పిటల్ డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రోహిత్ రెడ్డి, అచ్చుత ప్రసాద్ లతోపాటు ఎందరో ఉన్నారని తెలియజేశాం. వారందరినీ ప్రత్యేక కథనంలో మరోసారి మేజర్ న్యూస్ వివరిస్తుంది. ఈ వందల కోట్ల నల్లధనానికి సంబంధించి ఇప్పటికే జిల్లా ఎస్పీ, కలెక్టర్‌కు కూడా కొందరు ఫిర్యాదు చేశారు. మరికొందరు న్యాయస్థానాన్ని కూడా ఆశ్రయించి అక్రమాస్తిపరుల భరతం పట్టేందుకు శ్రీకారం చుట్టారని సమాచారం. ఏది ఏమైనా ఏసీబీ డిజీ స్థాయిలో ఫిర్యాదులకు పలు ప్రజా, కుల సంఘాలు ముందుకు అడుగులు వేస్తూ ఉండడం శుభ పరిణామంగా కనిపిస్తుంది. ఇక్కడ కొసమెరుపు ఏమిటంటే రూ. వందల కోట్లకు సంబంధించిన హా..సిటీ కీ, ఓ పాఠశాల యాజమాన్యానికి దగ్గరి లింకులు ఉన్నట్లు తెలిసింది. ఆ పాఠశాల కేంద్రంగానే పలువురు ప్రముఖులను ఆ సిటీలోకి నల్లధనాన్ని ఆహ్వానించినట్లు సమాచారం. ఆ మొత్తం సమాచారాన్ని మరింత విశ్వసనీయ వర్గాల సమాచారం ద్వారా ‘మేజర్ న్యూస్’ పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తుంది.

# జెఈఈ మెయిన్స్‌లో అనంత విద్యార్థి ప్రతిభ

## -జాతీయస్థాయిలో 10,565ర్యాంకు సాధించిన లిఖిత్

## -కౌన్సిలింగ్‌లో పాండిచ్చేరి టెక్నాలజీ యూనివర్శిటిలో దక్కిన సీటు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా ఉన్న నేషనల్ ఇన్స్టూట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నీట్) కళాశాలల్లో ఇంజనీరింగ్ ప్రవేశాలకు నిర్వహించే జాయింట్ ఎంట్రాన్స్ ఎగ్జామ్ (జెఈఈ మెయిన్స్)లో అనంతకు చెందిన విద్యార్థి లిఖిత్ ప్రతిభ కనరిచాడు. అల్ ఇండియా స్థాయిలో జరిగిన పరీక్షల్లో లిఖిత్ 10,565 ర్యాంకు సాధించి సత్తా చాటాడు. మూడవ రౌండ్‌లో జరిగిన కౌన్సిలింగ్‌లో లిఖిత్‌కు జాయింట్ సీట్ అలోకేషన్(జోసా) పాండిచ్చేరి టెక్నాలజీకల్ యూనివర్శిటిలో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో 4 సంవత్సరాల బ్యాచులర్ అఫ్ టెకాల్నజీ కోర్సులో సీటు దక్కింది. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని లిఖిత్‌కు జిల్లాలో అభినందనలు వెలువెత్తుతున్నాయి. విద్యార్థి తండ్రి ఎగ్గడి మల్లయ్య సుదీర్ఘ కాలంలో దళిత ఉద్యమాల్లో పనిచేశారు. ప్రస్తుతం బహుజన కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకుడిగా కొనసాగుతున్నారు. తన కుమారుడు జాతీయస్థాయి పరీక్షల్లో సత్తా చాటడంపై హర్షం వ్యక్తం చేస్తున్నాడు. విద్యార్థి లిఖిత్ స్పందింస్తూ తన తల్లితండ్రుల ప్రోత్సాహంతో జాతీయస్థాయిలో సీటు సంపాదించానని, భవిష్యత్తులో కూడా వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.

## అరేకటిక కులస్తులకు

# రాజకీయ ప్రాధాన్యం కలిగించాలి

## మంత్రి సవితమ్మను కోరిన అరె కటిక నాయకుల విజ్ఞప్తి



**అనంతపురం, మేజర్ న్యూస్ :** రాజకీయంగాను, సామాజికంగానూ ఎంతో వెనకబడ్డ ఆరెకటిక కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని అరే కటిక నాయకులు కోరారు. శుక్రవారం మంత్రి సవితమ్మను వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆరే కటిక జిల్లా అధ్యక్షుడు బాబ్జి రావు మాట్లాడుతూ.. అరెకటిక కులస్తులు బీసీ డి గా కొనసాగుతున్నామని, మాకు ఇప్పటివరకు రాజకీయంగాను, సామాజికంగాను ఎలాంటి గుర్తింపు లేదన్నారు. ఆరెకటిక లను రాజకీయంగా గుర్తించాలని, అరె కటిక కార్పొరేషన్ మరియు మాంస అభివృద్ధి శాఖ కార్పొరేషన్ లకు చైర్మన్ మరియు డైరెక్టర్ పదవులను అరేకటిక కులస్తులకే కేటాయించాలని కోరారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి బిసి సంక్షేమ శాఖ మంత్రి ని కలసి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర సాధికారక కమిటీ , అనంతపురం జిల్లా అధ్యక్షులు బాబ్జి రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్, ఖన్నా, అయ్యప్ప, ప్రసన్నకుమార్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం శివాజీ ప్రతిమను మంత్రికి అందజేసి శాలువాతో సన్మానించారు.

## వారం రోజుల లోపు

# మీ వ్యక్తిగత ఖాతాల్లోకి నగదు జమ అవుతుంది

## జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

**లేపాక్షి మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన లేపాక్షి స్థానిక ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల వెనుక వైపున ఉన్న రైతు రాంప్రసాద్ మూడు ఎకరాలలో మామిడి పంట పెంపకం ఉపాధి పనులను శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీ.ఎస్.చేతన్ పరిశీలించడం జరిగింది. అనంతరం ఉపాధి కూలీలతో ఆయన ముచ్చటించారు. ఈ సందర్భంగా కూలీలు మాట్లాడుతూ మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నాం ,రెండు నెలల కూలి డబ్బుల కోసం తపాలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నామని కూలీలు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం లోపు మీకు రావలసిన వేతన బకాయిలు చెల్లించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. త్వరలో మీ వ్యక్తిగత ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ డి శివానంద నాయక్,ఎంపీడీవో వాసుదేవ గుప్తా , తాసిల్దార్ బాల నరసింహులు, ఏపీవో జ్యోతి, జే ఈ మధుసూదన్, టెక్నికల్ అసిస్టెంట్స్,తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

## -పరిసరాలను పరి శుభ్రంగా ఉంచుకోండి

## - జిల్లా మలేరియా అధికారి సూచన

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** పాఠశాలల్లో విద్యా ర్థులు సిబ్బంది పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవ చ్చునని శుక్రవారం మండలంలోని నల్ల మాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూరిబా గాంధీ బాలి కల విద్యాలయం నూ జిల్లా మలేరియా వైద్య అధికారి కేసి కుళ్లా యప్ప నాయక్ సంద ర్శించారు. పాఠశాల సిబ్బందికి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం కల్పిం చారు. నల్లమాడ మండలం లోని పాఠశాలల్లో ప్రతి శుక్రవారం డ్రైడే ప్రోగ్రాం ఎలా చేస్తున్నారు.. తనిఖీ చేయడం జరిగింది. అందులో భాగంగా నల్లమాడ జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ పాఠశాల నందు వంట గది ని విద్యార్థులకు అందించే భోజనం వాటర్‌ట్యాంక్‌లోని నీటిని పరిశీలిం చారు. అనంతరం నల్లమాడ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం లో పిల్లల పరిశుభ్రత పరిసరాలను పరిశీలించారు అంతే కాకుండా పిల్లలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలు నిద్రించే డార్మేట్ రూమును పరిశీలించి పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి నప్పుడే సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండవచ్చునని వివరించారు. దోమల వలన వచ్చే వ్యాధులు పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. అదేవిధంగా భోజన నాణ్యతను పరిశీలించి వంట గదులు మరుగుదొడ్లు పరిశు భ్రంగా ఉంచు కోవాలని సూచిం చారు.ఈ కార్యక్రమం లో ఏఎంఓ.లక్ష్మీ నాయక్, సిహెచ్ రామాంజనేయులు, హెల్త్ ఎడ్యుకేటర్ రామచంద్ర, ఎమ్మెస్ యు ఓ. దేవ్లా నాయక్, సూపర్వైజర్ శశిధర్, పంచాయతీ కార్యదర్శి జనార్ధన్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది నుహిరా భాను ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్ ఆదేశం

## ఐసీడీఎస్‌లో తక్షణ అమలు

## - లైంగిక వేధింపుల నిరోధానికి చర్యలు

## - ఐసీడీఎస్ జిల్లా కార్యాలయంలో ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు

## - లాంఛనంగా ప్రారంభించిన పీడీ డా.బీఎన్.శ్రీదేవి

**అనంతపురం మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్.. ప్రభుత్వ కార్యాలయాలు, పని చేసే ప్రదేశాల్లో మహిళ ఉద్యోగులు, కార్మికులను లైంగిక వేధింపుల నుంచి కాపాడాలని సంకల్పించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, పని చేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధానికి చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించి ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి చొరవ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఆదేశాలను ఐసీడీఎస్ పీడీ డా.బీఎన్. శ్రీదేవి తక్షణం అమలు చేశారు. తమ శాఖ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైంగిక వేధింపుల నిరోధానికి సంబంధించిన ఫిర్యాదుల బాక్స్ ను పీడీ శ్రీదేవి శుక్రవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ.. కార్యాలయంలో గానీ, ప్రాజెక్ట్ కార్యాలయాలు, అంగన్వాడీ కేంద్రాల్లో లైంగిక వేధింపులకు గురయ్యే వారు తమ ఫిర్యాదులు రాసి, ఇక్కడి బాక్స్ లో వేయాలని కోరారు. అవసరమైతే బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ప్రకటించారు. ఆ తరువాత సమగ్ర విచారణ చేసి, లైంగిక వేధింపులకు గురి చేసే ఉద్యోగులు, కార్మికులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నివేదికను కలెక్టర్, ఎస్పీకి సమర్పిస్తామని కూడా వివరించారు. బాధితులు ధైర్యంగా ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీనియర్ అసిస్టెంట్లు ధనలక్ష్మి, బాబా నూరుద్దీన్, ఐసీపీఎస్ డీసీపీఓ మంజునాథ, డీవీసీ విభాగం సోషల్ కౌన్సెలర్ ఉమాదేవి, ప్రొటెక్షన్ ఆఫీసర్ చంద్రకళ, అవుట్ రీచ్ వర్కర్ వాల్మీకి రమాదేవి, డీవీసీ విభాగం గీత, చైల్డ్ లైన్ సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన ఉరవకొండ నియోజకవర్గంలోని

# ఎస్ఎస్ ట్యాంకుల్లోకి తాగునీటి పంపింగ్‌ను చేపట్టాలి

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్

## ఫోన్ ద్వారా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్‌కు

## ఆదేశాలు జారీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గంలోని ఎస్ఎస్ ట్యాంకుల్లోకి తాగునీటి పంపింగ్‌ను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఆదేశించారు. ఈ మేరకు విజయవాడ నుంచి శుక్రవారం ఫోన్లో జిల్లా కలెక్టర్ తో మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ ప్రాంతంలోని ఎస్ఎస్ ట్యాంకులు గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల పూర్తిగా ఎండిపోయాయని, దీంతో తాగునీటి విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కలెక్టర్ కు గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి తుంగభద్ర జలాశయానికి శుభప్రదంగా నీటి నిల్వ ఆశించిన స్థాయిలో రావడంతో హెచ్.ఎల్.సికి తుంగభద్ర జలాలు విడుదలవుతున్న వేళ ఉరవకొండ నియోజకవర్గంలోని నింబగల్లు, విడపనకల్లు, గడేకల్, కొనకొండ్ల గ్రామాల వద్ద ఉన్న ఎస్ఎస్ ట్యాంకులను తుంగభద్ర జలాలతో నింపే ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేలా ఆర్డబ్ల్యూఎస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తూ ఆ ప్రక్రియను కలెక్టర్ స్వయంగా పర్యవేక్షించాలని సూచించారు. ఓవైపు ట్యాంకులను నింపుతూనే, మరోవైపు నేరుగా ఫిల్టర్ బెడ్ లకు నీటిని పంపింగ్ చేసే ప్రత్యామ్నాయ అవకాశాలను వేగవంతంగా చేపట్టాలని మంత్రి సూచించారు. దీంతో వాటిపై ఆధారపడిన గ్రామాలకు వెంటనే తాగునీరు సరఫరా కావడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు తాగునీటి విషయంలో ఇన్నాళ్లు పడిన ఇబ్బందులను పూర్తిగా తీర్చే చర్యలను వేగవంతం చేయాలని చెప్పారు. ఆ దిశగా ఆర్డబ్ల్యూఎస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరుగుతుందని, ట్యాంకులకు, ఫిల్టర్ బెడ్ లకు నీటి పంపింగ్ తాను స్వయంగా పర్యవేక్షిస్తానని జిల్లా కలెక్టర్ మంత్రికి తెలపడం జరిగింది.

# అంగన్వాడి చిన్నారులకు పలకలు, అట్టలు అందజేసిన పూర్వపు విద్యార్థి

**గాండ్లపెంట,మేజర్ న్యూస్:** మండలంలోని చామలగొంది పంచా యితీ నందు రెడ్డివా రిపల్లి ప్రాథమిక పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి ఆర్. రెడ్డి ప్రసాద్ శుక్రవారం ఆయన చదివిన పాఠశాల లోని విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రంలోని 1,2 తరగతుల పిల్లలకు పలకలు, మూడు, నాలుగు, ఐదవ తరగతి పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్లు స్కూల్ హెచ్ఎం పుష్పలత, ఉపాధ్యాయుడు శ్రీనివాసులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థి రెడ్డి ప్రసాద్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల శకుంతల, చంద్ర పేరు మీదుగా ప్రతి సంవ త్సరం రెడ్డివారిపల్లె పాఠశాల పిల్లలకు తన వంతు సహాయం చేస్తున్నట్లు తెలిపారు. పిల్లలు



బాగా చద వాలని, గ్రామా నికి అవునా, తల్లిదం డ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలని కోరారు. గ్రామానికి చెందిన రెడ్డి ప్రసాద్ సేవా భావం ఎంతో మంది యువతకు ఆదర్శమని ఉపాధ్యా యులు ఆయనను అభినందించారు. కార్యక్రమంలో సరస్వతి , సోమావతి , లక్ష్మీదేవి ,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# అర్హత గల ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలి

**-జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** అర్హత గల ప్రతి కుటుంబానికి నైపుణ్యం లేని పనిని కనీస వేతనంలో వంద రోజుల ఉపాధి కూలీలకు ఉపాధి పనులు కల్పించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జరిగే పనులను జిల్లా కలెక్టర్ గోరంట్ల మండలంలో జరిగే ఉపాధి పనులను పరిశీలించారు. ఉపాధి కూలీలతో జిల్లా కలెక్టర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పిడి విజయేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గోరంట్ల మండలం శింగిరెడ్డి పల్లి ఉపాధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు, ఉపాధి కూలీలతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదరికం భౌగోళికతను మార్చగల సామర్థ్యాన్ని కలిగి ఉందన్నారు, ఉపాధి పనులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు, కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ఉన్నదని తెలిపారు, దినసరి కూలీలు పనులకు పట్టణాలకు వలసలు పోకుండా గ్రామీణ ప్రాంతాలలోని జరిగే ఉపాధి పనులు మీకు ఎంతగానో ఉపయోగపడతాయని కూలీలకు సూచించారు. అనంతరం టేక్ లోడ్ సమీపంలో వడకలపల్లి నుండి మూడు కిలోమీటర్ల వరకు మారెమ్మ గుడి వరకు రోడ్డుకిరువైపులా ఉపాధి కూలీలు గుంతల త్రవ్వి కార్యక్రమంలో కూలీలు పాల్గొన్నారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన జీవనోపాధి కల్పించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు, మరలా మూడు నెలల తర్వాత క్షేత్రస్థాయిలో నా పర్యటన ఇక్కడ ఉంటుందని ఆహ్లాద కరమైన వాతావరణంలో చెట్లు ఉండాలని సిబ్బందికి సూచించారు.



**వారం రోజులు లోపు నగదు జమ - జిల్లా కలెక్టర్ :**
లేపాక్షి ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాల వెనుక వైపున ఉన్న రాంప్రసాద్ మూడు ఎకరాలలో మామిడి పంట పెంపకం ఉపాధి పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఉపాధి కూలీలతో ముచ్చటించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు వేతనాలు అందక ఇబ్బంది పడుతున్నాం రెండు నెలల కూలి డబ్బుల కోసం తపాలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నామని కూలీలు జిల్లా కలెక్టర్ వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం లోపు మీకు రావలసిన వేతన బకాయిలు చెల్లించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని వివరించారు. త్వరలో మీ వ్యక్తిగత ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో ఏపీ డి శివానంద నాయక్, ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏపీవో జ్యోతి, ఈసీ మధుసూదన్ టెక్నికల్ అసిస్టెంట్స్, గంగేటి పల్లి సర్పంచ్ బైపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొగట వీర క్షత్రియ నేసే కులస్తుల అభివృద్ధికి కృషి చేస్తాం

**-నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సిసి హరి**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని తొగట వీర క్షత్రియ నేసే కులస్తుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తొగట వీర క్షత్రియ సేవా సమితి సంఘం నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సిసి హరి పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మండపంలో తొగట వీర క్షత్రియ నేసే కులస్తులు హాజరై తమ కుల అభివృద్ధి, రాజకీయ ఎదుగుదల, విద్యాభివృద్ధి, ఆర్థిక స్థితిగతులపై తమ కులవృత్తి అభివృద్ధి, తదితర వాటిపై చర్చిం చుకుని ప్రతి ఒక్కరూ ఒక్క తాటిపై ఉండాలని అన్ని విషయాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నినాదంతో తొగట వీర క్షత్రియ సేవా సమితి సంఘం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగ మాజి సర్పంచు, మాస్టర్ వీవర్ డిసి ఈశ్వరయ్య అధ్యక్షతన తొగటవీర క్షత్రియ సేవా సమితి కమిటి ఏకగ్రీవ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగ మాస్టర్ వీవర్, సిసి హరి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొగటవీర క్షత్రీయులు, ఉపాధ్యక్షులుగా పామిశెట్టి గోపి, పోలా శ్రీనివాసులు, శ్రీనివాసులు, దాసరి రామాంజి, సత్యనారాయణలను ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడు సిసి హరి మాట్లాడుతు తన పై ఎంతో నమ్మకం ఉంచి ఇంత పెద్ద బాధ్యత పెట్టారని, పార్టీలకు అతీతంగ అందరికి న్యాయం జరిగేలా కృషీ చేస్తానని, నేసే కులస్తుల అభివృద్ధికి పని చేస్తానన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్సిగ గట్టా మహేంద్ర, కార్యదర్సిగ రంగన గోపాల్, సహాయ కార్యదర్శిగా ఎగువింటి చింత రామాంజనేయులు, కోశాధికారిగ డిసి మంజు, ప్రచార కర్తగ నాగేంద్ర, మీడియ కోఆర్డినేటర్లుగా బిటిఎన్ ప్రింటర్ జగదీష్, ఎర్రజోడు రామాంజి, మనోహర్, కార్యనిర్వాహక సభ్యులుగా రంగన రవి, సోమశేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి డిసి అశోక్, పూజారీ ఈశ్వరయ్య, కాచర్ల మల్లికార్జున, పామిశేట్టీ ఈశ్వరయ్య, కుర్లపల్లి వెంకటరాముడు, నిమ్మకాయల ప్రసాదు, బండారు నాగప్ప, సిసి రామాంజి, పూజారీ శంకర, గూడురు రమేష్, శీలా నారాయణస్వామి, ఎర్రజోడు లోకేష్, హరి, శ్రీకాంత్, చిరంజీవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో
# చేనేత కార్మికుడు ఆత్మహత్య

**ధర్మవరం, మేజర్ న్యూస్ :** అప్పుల బాధతో పట్టణంలోని శివానగర్లో ఓ చేనేత కార్మికుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం చోటు చేసుకు ంది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు... పట్టణంలోని శివానగర్కు చెందిన నీరుగుట్టనారాయణస్వామి (43) రెండు మగ్గాల ఏర్పాటుచేసుకుని జీవనం సాగించేవాడు. ఈయనకు భార్య లక్ష్మీదేవి, కుమారుడు. అనిల్కుమార్, కుమార్తె ప్రణతిలు ఉన్నారు. అయితే ఐదేళ్ల క్రితం వరకు చేనేత పరిశ్రమ బాగా జరిగేది. అయితే కరోనా తరువాత చేనేత పరిశ్రమ కుదేలవుతూ వచ్చింది. దీనికి తోడు ముడిసరుకులు ధరలు రెట్టింపు కావడం, నేసిన చీరలకు గిట్టుబాటు కాకపోవడంతో కుటుంబపోషణ భారమైంది. అంతేకాకుండా మ డిసరుకుల కోసం, కుటుంబపోషణ కోసం రూ. 6 లక్షల దాకా అప్పులు చేశాడు. ఆలుతే మగ్గాలు సక్రమంగా జరగకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలో దిక్కుతోచక తరచూ తీవ్ర మనోవేదనకు గురయ్యేవాడు. ఈ క్రమంలో తన భార్య లక్ష్మీదేవి, ఇద్దరు పిల్లలు మొహరం పండుగకు ముదిగుబ్బ మండలం సీసిరేవు గ్రామానికి వెళ్లింది దీంతో ఇంటిలో ఎవరు లేనిసమయంలో శుక్రవారం తెల్లవారుజామున ఉరివేసుకుని ఆత్మహత్యకు ఒడిగట్టాడు. ఉదయం కుమారుడు. అనిల్ కుమార్ సీసీరేవు గ్రామం నుంచి దర్మవరంకు వచ్చాడు. ఇంటితలుపులు తెరవగానే తండ్రి ఉరికివేలాడు కనిపించడంతో ఒక్కసారిగా బోరున విలపించడం తో పక్కనే ఉన్న మృతుని అన్న, బంధువులు వచ్చి మృతదేహాన్ని కిందకు దించారు. స్థానికులు ద్వారా విషయం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించి బార్యలక్ష్మీదేవి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.



## భవిత కేంద్ర విద్యార్థులకు స్టేషనరీ అందజేత

**ధర్మవరం మేజర్ న్యూస్.** పట్టణంలోని శ్రీలక్ష్మీచెన్నకేశవపురంలో భవిత కేంద్రంలోని విద్యార్థులకు స్టేషనరీని శుక్రవారం ఆర్డీఓ వెంకటరామిరెడ్డి చేతులమీదుగా అం దజేశారు. భవిత కేంద్రంలోని విద్యార్థులకు పలకలు, బాక్సు, గ్లాసులను ఆర్డీఓతో పాటు ఎంఈఓ-1 రాజేశ్వరి అందజేశారు. భవిత కేంద్ర విద్యార్థులు బాగా చదువుకోవాలని వారు సూచించారు. ప్రభుత్వం కూడా విద్య కోసం అధిక ప్రాధాన్యత నిస్తోందని వారి పేర్కొన్నారు. కేంద్ర నిర్వాహకులు కూడా పిల్లల విద్య కోసం ప్రత్యేక కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్టీలు పాల్గొన్నారు.

## భక్తులకు అన్నదానం

**ధర్మవరం మేజర్ న్యూస్** మొహరంఉత్సవాలు ముగింపు ఆనంతరం రైల్వేస్టేషన్ సర్కిల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ప్రతి ఏడాదిలాగే మొహరం ఉత్సవాల ముగింపు మరుసటి రోజు నిర్వాహకులు బిల్లే శీనయ్య, మాబు, మాబ్బాషా, చంద్ర, హుస్సేన్, సుభహాన్ పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కిశోర్ మృతదేహానికి నివాళి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండలం మందలపల్లి గ్రామానికి చెందిన కిషోర్ నిన్నటి రాత్రి రోడ్డు ప్రమాద యాక్సిడెంట్ అవ్వగా అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకురాగా విషయం తెలుసుకున్న బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి సవితమ్మ భర్త వెంకటేశ్వర రావు అక్కడికి వెళ్లి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్య పడకండి అండగా ఉంటాం అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.



## రేపు గురుపౌర్ణమి వేడుకలు

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని పుట్టపర్తి రహధారి ప్రక్కన ఉన్న షిర్డీసాయి బాబా ఆలయంలో ఈ నెల21న ఆదివారం గురుపౌర్ణమి వేడుకలను నిర్వహిం చనున్నట్టు ఆలయ కమిటి ప్రతినిదులు శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. 21న తెల్లవారుజామున 5గంటలకు కాగడహారతి, 6గంటలకు అభిషేకం, 7గంటలకు ఏకాహము, 8గంటలకు సత్యనారాయణస్వామివ్రతం అనంతరం 8-30 గంటల నుం డి రాత్రి 10గంటల వరకు పాదర్శనం కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా అదే రోజే 11గంటల నుండి అన్నసంతర్పణ కార్యక్రమం ఉంటుందన్నారు. 22న ఉదయం 7-30గంటలకు అభిషేకం, 9గంటలకు లక్షకుసుమార్చన కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలి

**- ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** దివ్యాంగులకు ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలని ఆర్డిఓ వెంకట శివరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎల్సీకే పురంలో గల భవిత సెంటర్లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ముత్యాలమ్మ దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ నాయని గారి నర్సింహారెడ్డి, కార్యదర్శి నాయిని గారి మురళీమోహన్ రెడ్డి భవిత పాఠశాలలోని దివ్యాంగులకు విద్యా సామాగ్రిని ఉచితంగా ఆర్డిఓ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ దివ్యాంగుల విద్యార్థులకు ముత్యాలమ్మ దేవాలయం కమిటీ ఇటువంటి సేవలు చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమని, ఈ సేవలు దైవ సేవతో సమానమని తెలిపారు. ప్రతి మనిషి నేటి సమాజంలో పోటాపోటీగా ఏదో ఒక ఉద్యోగం చేసుకుంటూ జీవిస్తున్నారని, అటువంటి వారు కూడా ఇటువంటి దివ్యాంగులకు ఏదో ఒక రూపేనా సహాయ కార్యక్రమాలు అందించినప్పుడే మానవతా విలువలకు గుర్తింపు ఉంటుందని తెలిపారు. అనంతరం భవిత పాఠశాల ఉపాధ్యాయులు సరస్వతి, మల్లికార్జున, ట్రస్ట్ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, హరి, బాలకృష్ణ, నాగేంద్ర, మురళి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మాజీ మంత్రి పల్లె



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన చాకలి నారాయణ గత ఆరు నెలలుగా అనారోగ్య కారణంగా మంచానికే పరిమితమయ్యారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం సాయంత్రం తిరిగి శ్వాస విడిచాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. మనో ధైర్యంగా ఉండ వలసిందిగా కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. కదిరి నియోజకవర్గంలోని నల్లచెరువు మండలం కుమ్మరవాండ్లపల్లికి చెందిన కె.రామస్వామి అనారోగ్య కారణంగా మృతి చెందడంతో శుక్రవారం ఉదయాన్నే వారి స్వగ్రామానికి వెళ్లి పార్థివదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఎంపీ విజయసాయి రెడ్డిపై ఆరోపణలు సిగ్గుచేటు



అమడగూరు, మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీ విజయసాయిరెడ్డి పై కొంత మంది రాజకీయంగా ఎదుర్కోలేక పని గట్టుకుని బురద చల్లెందుకు ప్రయత్నిస్తున్నారని వారి వ్యాఖ్యలు సిగ్గుచేటని వైసిపి నాయకులు శివ శంకర్ రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు చేసిన ఏ ఒక్కరూ పట్టించుకో లేదని ఆరోపించారు. ఎంపీ విజయసాయి రెడ్డి పై ఆరోపణలు చేయడంలో అర్థం లేదన్నారు.

## జనసేన సభ్యత్వ నమోదు జయప్రదం చేయండి...

### జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ఈనెల 28వ తేదీ వరకు జరగనున్న జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జనసేన నగర కార్యదర్శి విశ్వనాథ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తమ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాల పట్ల యువత ఆకర్షితులు అవుతోందని... జనసేన పార్టీలో క్రియాశీలక సభ్యులుగా చేరేందుకు ఎంతోమంది ఆసక్తి చూపిస్తున్నారన్నారు. క్రియాశీలక సభ్యులుగా చేరిన ప్రతి ఒక్కరిని కుటుంబ సభ్యులుగా పరిగణించే పవన్ కళ్యాణ్ రూ. 500 తో సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షల ప్రమాద జీవిత బీమా, రూ. 50వేల ప్రమాద బీమా లభిస్తుందన్నారు. ఆసక్తిగల వారు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, ఫోటో లతో 85558 43211 నంబర్ను సంప్రదిస్తే నగరంలో ఎక్కడున్నా వారి వద్దకే వచ్చి జనసేన సభ్యత్వాన్ని నమోదు చేస్తామని విశ్వనాథ్ పేర్కొన్నారు.

## డి.డికి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : సాంఘిక సంక్షేమ శాఖ డి.డి (ఎఫ్ఏసీ)గా బాధ్యతలు స్వీకరించిన కుష్బ కొఠారికి శుక్రవారం ఆ శాఖ కార్యాలయంలో సూపరింటిండెంట్‌లు, ఉద్యోగులు, సిబ్బంది పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులందరు సమయ పాలన పాటించి సమన్వయంతో పనిచేసి ఫైళ్లను పెండింగ్ ఎప్పటికప్పుడు పరిష్కరించాలని డీ.డి సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని డి.డి సిబ్బందికి సూచించారు. డి.డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో సూపరింటిండెంట్‌లు వెంకటలక్ష్మి, రవికాంత్, అన్వర్‌బాషా, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతివ్యవసాయంపై రైతులకు అవగాహన



కదిరి, మేజర్ న్యూస్ : తనకల్లు మండల జన జాగృతి సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నడుముకుంటపల్లి, రత్నగిరి, సుబ్బరాయనిపల్లి లో జన జాగృతి సంస్థ ఎన్ ఎఫ్ అగ్రికల్చర్ సుప్రియ మాట్లాడుతూ పకృతి వ్యవసాయం పద్ధతులు పాటించి నాన్నమైన ఆరోగ్యకరమైన పంటలను పండిం చాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. మల్లిరెడ్డిపల్లి పంచాయతీ లో పకృతి వ్యవసాయ పంటలను పరిశీలించి అదేవిధంగా రైతులకు జీవామృతము తయారీ చేయు విధానం గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా ఇప్పుడున్న వాతావరణ పరిస్థి తులు, మారుతున్న వాతావరణాన్ని తట్టుకొని వ్యవసాయ సాంకేతిక ప్రకృతి వ్యవసాయం, మట్టి నమూనా ఫలితాలు ఆధారంగా సమతుల్య ఎరువుల వాడకం గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జన జాగృతి సంస్థ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వసతి గృహాలను తనిఖీ చేసిన

### డిఎల్పిఓ శివకుమారి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎనుములవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బీసీ వెల్ఫేర్ వసతి గృహాన్ని శుక్రవారం డివిజనల్ పంచాయతీ అధికారి శివకుమారి ఆకస్మిక తనిఖీ చేశారు. తిరుమలవారిపల్లి లోని బీసీ వెల్ఫేర్ వసతి గృహంలో విద్యార్థులకు అంది స్తున్న వసతులు, పౌష్టికాహారం, వైద్య సేవలు, మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, ఆహారము, వసతులు కల్పించాలని సిబ్బందికి సూచించారు. వసతి గృహంలోని విద్యార్థుల నీటి అవసరాలు తీర్చడానికి బకెట్లు, డ్రమ్ములలో నిల్వ ఉంచిన నీటిని గుర్తించి విద్యార్థుల నీటి అవసరాలు తీర్చడానికి ప్రత్యేకంగా వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసుకోవా లని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా విద్యార్థులకు తరచూ వైద్య పరీక్షల నిర్వహించాలని, అవసరమైన విద్యా ర్థులకు సకాలంలో వైద్యశాల అందించాలని సూచించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. ప్రధానమంత్రి పోషన్‌లో భాగంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత నాణ్యతను పరిశీలించారు. పాఠశాలలో మౌలిక వసతులు, టాయి లెట్లు, నీటి సరఫరా గురించి విద్యార్థులు ఉపాధ్యాయుల నుంచి వివరాలు సేకరించారు. అలాగే బోధన, మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన, పౌష్టికాహారం అందిం చాలని ఉపాధ్యాయులకు సూచించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ, వసతిగృహంలోనూ విద్యార్థులకు సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తించి అభినందించారు. స్థానిక పీహెచ్సీ సిబ్బంది శుక్రవారం యనుములవారిపల్లిలో నిర్వహిస్తున్న డ్రైడే కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రస్తుత వర్షాకాలంలో నీటి నిలువ వలన, మురుగునీరు కారణంగా దోమలు పెరిగి జ్వరాలు ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది సూచించిన జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, డ్రై డే ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి వారు పాటించేలా కార్యక్రమాలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. గ్రామంలోని తాగునీటిలో ఉన్న ఫ్లోరిన్ సాంద్రతను గుర్తించడానికి పరీక్ష చేయించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రమణప్ప, సర్పంచ్ వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు

## హరీష్ స్కూల్ విద్యార్థులు



కదిరి, మేజర్ న్యూస్: కదిరి రూరల్ పరిధి లోని ఎరుకల వాండ్ల పల్లి సమీపంలోని హరీష్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి 46వ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ యం.యస్. కిరణ్ తెలిపారు. శుక్రవారం జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ క్రీడాకారుల ఎంపి క జరిగింది. 10వ తరగతి చదువుతున్న ఎం.చరణ్ కుమార్ రెడ్డి, 9వ తరగతి వై. సింధు, జాహ్నవి, దేవిక, షాలిని, 8వ తరగతి కె. శైలజలు జిల్లా జట్టుకు ఎంపిక య్యారనివివరించారు. ఎంపికైన క్రీడాకారుల ను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు ఆగష్టు 16, 17వ తేదీల్లో కదిరిలోని ఎస్ టి ఎస్ ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగే జూనియర్ రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరి ఎంపికకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసన్న కుమార్, ఖాదర్ వలీలను ప్రిన్సిపాల్ అభినందించారు. తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం సంతోషదాయకంగా ఉందని, క్రీడాకారులు భవిష్యత్తులో ఇంకా పై స్థాయికి వెళ్లాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు.

## మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి




పరిగి, మేజర్ న్యూస్ : ఎఐఎంఎస్ఎస్ మరియు ఎఐడిఎస్ఓ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పరిగి మండలంలోని సేవమందిర్ సర్కిల్ లో మహిళలు, అమ్మాయిలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు అరికట్టాలని అత్యాచారాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంకు పూజిత అధ్యక్షత వహించారు. మహిళా సంఘం పరిగి మండల ఇంచార్జి కీర్తి మాట్లాడుతూ గత పది రోజులలో రాష్ట్రములో 5చోట్ల పసిపిల్లలపై అత్యాచారాలు చేసి చంపివేయడం చాలా బాధాకరం అన్నారు. దేశ వ్యాప్తంగా రోజు రోజుకి మహిళలపై అత్యాచారాలు, దాడులు పెరుగుతున్నాయని, ప్రభుత్వాలు దిశా, నిర్భయ చట్టాలు తీసుకోని వచ్చిన ఈ దారుణాలు ఆగడం లేదని తెలిపారు. రంగనాయకులు మాట్లాడుతూ మహిళలపై, పసిపిల్లలపై అత్యాచారాలు, దాడులు విపరీతంగా పెరుగుతున్నాయని, మహిళలకు సమాజంలో భద్రత కరువైనదని, అశ్లీల సినిమాలు, సాహిత్యలకు, మద్యానికి బానిసలైన వ్యక్తులు మహిళలపై దాడులకు, అత్యాచారాలకు పాల్పడుతున్నారని వాటిని పూర్తి స్థాయిలో నిషేధించి మహిళలకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు దుస్తులు వితరణ



హిందూపురం మేజర్ న్యూస్:స్థానిక పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారస్తులు విద్యార్థులకు వస్త్ర దానం చేశారు. పరిగి మండలం నేతలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం దాతలు సమ దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. హిందూపురం పట్టణానికి చెందిన ఈశ్వర్ జువెలరీస్ వ్యవస్థాపకులు కట్టా శ్రీహర్ష, కట్టా శ్రీగౌరీ, కట్టా శ్రీవత్స, కట్టా చైత్రల చిన్నారి శ్రీఆధ్యా పేరిట వితరణ చేయడం జరిగిందని దాతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, శేషాచలం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహంతేష్ ,శాసనకోట ప్రధానోపాధ్యాయులు ఆనందరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు దాతలను కొనియాడారు. ప్రతి ఒక్కరు పేద పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దాతలు కట్టా ఈశ్వర్ జ్యూవెలరీ కుటుంబాన్నిఅధికారులు అభినందించారు. దాదాపు 58 విద్యార్థులకు సమ దుస్తులు నోటు పుస్తకాలను దాతల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, కళావతి విధ్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## గర్భిణులకు పౌష్టికాహారం అందజేయడం నా పూర్వజన్మ సుకృతం

### లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్



లేపాక్షి మేజర్ న్యూస్: గర్భిణీ మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేయడం నా పూర్వజన్మ సుకృతమని లేపాక్షి ఆలయం అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం రమానందన్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి వారం జరిగే గర్భిణీ మహిళల పరీక్షలు శుక్రవారం నాడు నిర్వహించారు. అదేవిధంగా పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ దాదాపు 50 మంది మహిళలకు పౌష్టికాహారం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రమానందన్ మాట్లాడుతూ గర్భిణీ మహిళలకు పౌష్టికాహారాన్ని అందజేయడం నా పూర్వ జన్మ సుకృతం అని,మా తల్లి రమామణి జ్ఞాపకార్థం గత కొన్ని నెలలుగా ఈ సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా శాశ్వతంగా ప్రతివారం ఈ పుణ్యకారాన్ని దైవానుగ్రహంతో ముందుకు తీసుకువెళ్తానని వెల్లడించారు. ఈ సందర్భంగా గర్భిణీ మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, రమానందన్ మిత్రమండలి పాల్గొన్నారు.

# ఐదేళ్లలో నేషనల్ పార్కును సర్వనాశనం చేశారు

-ఒక్కసారైనా గత ఎమ్మెల్యే పార్కుకు వచ్చి చూశారా

-గత ప్రభుత్వ నిర్వాకంపై ఎమ్మెల్యే దగ్గుపాటి ఫైర్

-నేషనల్ పార్క్ కు పూర్వ వైభవం తీసుకొస్తా

-నగర శివారులోని నేషనల్ పార్క్ లో ఆకస్మిక పరిశీలన



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** అనంతపురం నగర శివారులో ఉన్న నేషనల్ పార్క్ ను వైసిపి నాయకులు అధ్వానంగా మార్చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం నేషనల్ పార్క్ ను సంబంధిత అధికారులతో కలిసి ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. పార్కులో ఉన్న ప్రతి ఒక్కటి ఆయన చూసి ఎందుకు ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఆరా తీశారు. కనీసం టాయిలెట్లు నీటి సౌకర్యం కూడా లేకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అధ్వానంగా మారిన నేషనల్ పార్క్ స్థలాలను చూసి ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాదులోని శిల్పారామం కు మించి ఇక్కడ పరిస్థితి ఉందని.. కానీ కేవలం టిడిపి అభివృద్ధి చేసిందన్న ఒకే ఒక కారణంతో దీనిని నిర్లక్ష్యం చేశారన్నారు. గత ఐదేళ్లలో ఒక్కసారి కూడా ఎమ్మెల్యే ఇక్కడికి వచ్చి విజిట్ చేసిన పాపాన పోలేదన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసినవన్నీ నాశనం చేశారని విమర్శించారు. కచ్చితంగా నేషనల్ పార్కుకు పూర్వ వైభవం తీసుకొస్తామని.. సీఎం చంద్రబాబును కలిసి నిధులు తీసుకొస్తామని ఆయన అన్నారు. నేషనల్ పార్క్ ను కేవలం నగరవాసులు మాత్రమే కాకుండా జిల్లా ప్రజలంతా సందర్శించే విధంగా ఇక్కడ మార్పులు తీసుకొస్తామని దగ్గుపాటి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచిహరి, మాజీ జెడ్పీ చైర్మన్ చమన్ సాబ్ తనయుడు డాక్టర్ ఉమర్, క్లస్టర్ ఇంచార్జ్ డిష్ నాగరాజు, టిడిపి నాయకుడు రాయల్ మధు, డాక్టర్ హరిప్రసాద్, లింగమయ్య స్వామి, బీసీ సెల్ నాయకుడు జోగి రాజేంద్ర, కాటమయ్య, సాదిక్, రహీమ్, దాదాపీర్, ధనమూర్తి, శోభ,శశికళ, కృష్ణమూర్తి, వెంకటేష్, ఆనంద్, అశోక్, ప్రభాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

## ఉపాధి హామీలో
# అవినీతికి తావివ్వొద్దు..

-కూలీలకు పని దినాలు ఎక్కువ కల్పించండి.

-ఎమ్మెల్యే పల్లె సింధూర



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధే మనందరి లక్ష్యమని ఎమ్మెల్యే పల్లె సింధూర పిలుపునిచ్చారు. శుక్రవారం పుట్టపర్తిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డ్వామా పిడి విజయేంద్ర ప్రసాద్ అధ్యక్షతన నియోజక వర్గంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులపై ఆ శాఖ క్షేత్ర స్థాయి అధికారులతో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి సమీక్ష నిర్వహించారు. మండలాల వారిగా ఏఏ పనులు జరుగుతున్నాయి, వాటి పనితీరు పురోగతిపై ఎమ్మెల్యే ఆరా తీశారు. ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పేద కూలీలకు ఒక వరం లాంటిదని,ఈ పథకంలో అవినీతికి చోటు లేకుండా పారదర్శకంగా పనులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలాన్నారు. ఎంతోమంది పేద కూలీల కుటుంబాలకు ఇదే జీవనాధారమని ఆమె గుర్తు చేశారు. ప్రజలకు ఉపయోగపడే విధంగా శాశ్విత అభివృద్ధి పనులు కల్పించేలా అధికారులు ఆయా పంచాయతీల వారీగా ప్రణాళికలు తయారు చేసుకొని ఎక్కువ మంది కూలీలకు పని కల్పిస్తే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఎక్కువగా నీటి నిల్వ ఉండే విధంగా నీటి కుంటలు,చెక్ డ్యాం లు,పొలాల చుట్టూ గట్లు, చిన్న నీటి కాలువల నిర్మాణం, కందకాలు, చెట్ల పెంపకం వంటి పనులు ఎక్కువగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఉపాధి హామీ పథకంలో ఒక కుటుంబానికి 5 ఎకరాల వరకు మాత్రమే డ్రైలాండ్ హా ర్టికల్చర్ సాగు చేసుకోవడానికి పరిమితి ఉందని, దాన్ని పది ఎకరాల పెంపుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి దీన్ని ఒప్పించి ఉమ్మడి జిల్లాల రైతాంగానికి ఉపయోగపడే విధంగా చూస్తానని ఆమె అధికారులకు వెల్లడించారు. రాయలసీమలో అత్యంత వెనుకబడిన అనంత, సత్యసాయి జిల్లాల రైతాంగానికి ప్రయోజనం చేకూర్చే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు మేలు జరిగే విధంగా చూస్తానని, అసెంబ్లీ సమావేశాల్లో ఇలాంటి సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి ఈ జిల్లాలకు ప్రత్యేక మినహాయింపు ఇవ్వాలని కోరుతానని ఆమె పేర్కొన్నారు. గత వైసిపి పాలనలో ఉపాధి హామీ పథకం లో నిధులు భారీ ఎత్తున దుర్వినియోగం అయ్యాయని, టీడీపీ పాలనలో ప్రజలకు జవాబుదారీగా పనిచేసే విధంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజలకు సేవ చేయాలని ఆమె పిలుపునిచ్చారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకాన్ని అవినీతిగా మార్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంచి పరిపాలకుడని ప్రజల బాగుకోసం పరితపించే ఏకైక నాయకుడు కొనియాడారు. జగన్ పాలనలో ఉపాధి హామీ పథకాన్ని అవినీతి పథకంగా మార్చి ఉపాధి నిధులను పక్కదారి పట్టించి ఈ పథకాన్ని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అధికారులు ఎంతో చిత్తశుద్ధితో ప్రజలకు జవాబుదారీ తో పనిచేసే విధంగా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర రూరల్, అమరాపురం,
అగళి, గుడిబండ

# వెల్డన్ ద్వారకా..

-బాస్కెట్ బాల్ క్రీడాకారుడిని సత్కరించిన జేసీపీఆర్, జేసీ అస్మిత్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** బాస్కెట్‌బాల్ భారత జట్టులో చోటు సంపాదించడమే కాకుండా.. ఇటీవల శ్రీలంకలో జరిగిన మ్యాచ్‌లో సైతం రాణించి దేశానికే గర్వకారణంగా నిలిచిన అనంతపురం వాసి ద్వారకానాథ్‌రెడ్డిని తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. ఈ నేపథ్యంలో తాడిపత్రికి ద్వారకానాథ్‌రెడ్డి తోపాటు వారి కుటుంబ సభ్యులను తాడిపత్రిలోని తన నివాసానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జేసీ ప్రభాకర‌రెడ్డి క్రీడాకారుడు ద్వారకానాథ్‌రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి కూడా అభినందనలు తెలియజేశారు. అనంతరం జేసీ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నీలాంటి క్రీడాకారుడి అవసరం దేశానికి ఉందని, అనంతపురం నుండి ఇండియా జట్టులో చోటు సంపాదించుకోవడమే కాకుండా.. ఇటీవల శ్రీలంకలో జరిగిన మ్యాచ్‌లో సైతం తనదైన శైలిలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి జట్టు విజయానికి దోహదపడడం గర్వకారణమని ద్వారకానాథ్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో ద్వారకానాథ్‌రెడ్డి తండ్రి ద్వారకా హరినాథ్‌రెడ్డి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# దోమల పెరుగుదలను నివారించాలి : డిఎం హెచ్ఓ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** అనంతపురం పట్టణంలోని 9 వ సచివాలయం పరిధిలోగల నీరుగంటి వీధి లో జరుగుతున్న ఫ్రైడే డ్రైడే కార్యక్రమమును అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖధికారి డాక్టర్ ఈ.బి దేవి గారు తనిఖీ చేశారు. ఇంటింటా తిరిగి దోమలు వృద్ధి చెందకుండా నీరు నిలువ వుంచుకునే అన్ని రకాల కంటైనర్లు ను పరిశీలించారు లార్వా ఉన్న కంటైనర్స్ శుభ్రంచేశాఇంచారా లేదా అని పరిశీలించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను పక్కగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఇంటిపరిసరాలు శుభ్రంగా వుంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమమును సమర్ధవంతంగా వంద శాతము ప్రతివారము చేయాలని ఇంటిలోపల ఇంటిపరిసరాలలోలార్వా కనిపించకుండా చూడాలని ఏ ఎన్ ఎం మరియు ఆశను ఆదేశించారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా మలేరియా. డెంగ్యూ నివారణ కోసం మలేరియా సిబ్బంది పనిచేసేలా చూడాలని మలేరియా అధికారి ఓబులు ను ఆదేశించారు . అలాగే పట్టణం పరిధిలో గల అన్ని సచివాలయంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ను పర్యవేక్షించాలని మునిసిపల్ ఆరోగ్య అధికారి డా. విష్ణుమూర్తికి,సబ్ యూనిట్ ఆఫీసర్ మరియు సూపర్ వైజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ మద్దయ్య, సూపెర్వైసోర్స్ నూర్ బాషా, శ్రీధర్, ఆరోగ్య కార్యదర్శి లక్ష్మీదేవి,మలేరియా అసిస్టెంట్ శంకరయ్య , ఆశ పాల్గొన్నారు.





# ప్రజలకు సేవలు చేయడమే లయన్స్ క్లబ్ లక్ష్యం

**- మాజీ లయన్స్ క్లబ్ గవర్నర్ సి రమేష్ నాథ్ రెడ్డి**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ యొక్క ముఖ్య లక్ష్యం అని లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ సి.రమేష్ నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ధర్మవరంలోని ఎర్రగుంట్ల లోని లయన్స్ కంటి ఆసుపత్రి కార్యాలయంలో ఏర్పాటు చేసిన లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. అనంతరం నూతన కార్యవర్గం కమిటీకి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లయన్స్ క్లబ్ లో క్యాడర్ వైజ్ గా ఉన్నవారికి చేయవలసిన పనులు, లక్ష్యాలు, తదితర వాటిని వారు వివరించారు. అనంతరం నూతన కమిటీ వారిచే ప్రమాణ స్వీకారోత్సవాలను కూడా గవర్నర్ రమేష్ నాథ్ రెడ్డి చేయించారు. ఈ కార్యక్రమం గూడూరు మోహన్ దాస్ అధ్యక్షుల, సభ నిర్వహణ పిట్ట వెంకటస్వామి ఆధ్వర్యంలో జరిగాయి. తదుపరి వారు మాట్లాడుతూ ఇప్పటివరకు ధర్మవరంలోని లయన్స్ క్లబ్ రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంచి గుర్తింపు పొందిందని, ఆ గుర్తింపును మరింత విస్తరింప చేసే బాధ్యత నూతన కార్యవర్గ కమిటీ పై ఆధారపడి ఉందని తెలిపారు. లయన్స్ క్లబ్ ఉచిత కంటి ఆపరేషన్ల శిబిరాలతో పాటు, వివిధ సేవా కార్యక్రమాలను కూడా చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఇప్పటికే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేల సంఖ్యలో పేద ప్రజలకు ఉచితంగా ఆపరేషన్, ఉచితంగా అద్దాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ కూడా ఉచిత సేవలను పేద ప్రజలకు అందిస్తూ, వారి సమస్యల పట్ల పరిష్కార దిశకై ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. లయన్స్ కంటి ఆసుపత్రిలో షెడ్యూల్ తేదీల మాదిరిగా ఇప్పటికే పేద ప్రజలకు ఉచితంగా ఆపరేషన్లు, వైద్య చికిత్సలు, కంటి అద్దాలను ఇవ్వడం నిజంగా గర్వించదగ్గ విషయం అని తెలుపుతూ లయన్స్ క్లబ్ వారిని అభినందించారు. కొన్ని సంవత్సరాలుగా ఈ లయన్స్ క్లబ్ ను వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి ఎంతో శ్రద్ధతో, అకుంఠిత దీక్షతో, పట్టువదలని విక్రమార్కుడిలా నూతన కమిటీలను




ఏర్పాటు చేస్తూ, ఆ కమిటీల ద్వారా ప్రజలకు వివిధ సేవలు చేస్తూ, క్లబ్బులో చేరిన వారందరికీ మంచి గుర్తింపు తెచ్చేలా అహర్నిశలు కృషి చేస్తూ, క్లబ్బుకు ఆదర్శమూర్తి కావడం జరిగిందని తెలుపుతూ, వారిని ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం నూతన కమిటీ వారు, మాజీ కమిటీ సభ్యులు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రమేష్ నాథ్ రెడ్డిని, కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి లను ఘనంగా సత్కరించారు. నూతన కార్యవర్గ కమిటీలో అధ్యక్షులుగా వేణుగోపాలాచార్యులు కార్యదర్శిగా ఆకులేటి రమేష్ బాబు, కోశాధికారిగా ఉలవల నాగేంద్ర, మెంబర్షిప్ చైర్మన్గా వెంకటేష్ కుమార్, క్లబ్బు అడ్మిన్ స్టేటస్ గా జి. రాధాకృష్ణ ఎంపిక కావడం పట్ల వారు మరోసారి కృతజ్ఞతలను తెలియజేశా రు. తదుపరి నూతన కమిటీగా ఎంపిక కాబడిన వారి చేత ప్రతిజ్ఞ, ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు. నూతన కమిటీ వారు మాట్లాడుతూ అందరి సహాయ సహకారాలతో, దాతలతో, గతంలో పనిచేసిన లయన్స్ క్లబ్ కమిటీ, ప్రతినిధులతో లయన్స్ క్లబ్ ను మరింత అభివృద్ధి చేస్తామని వారు తెలిపారు. తదుపరి నూతన కమిటీ వారిని లయన్స్ క్లబ్ మాజీ కార్యవర్గం, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పళ్లెం వేణుగోపాల్, మేటి కల కుల్లయప్ప, గోసే రాధాకృష్ణ, ఉట్టి శివప్రసాద్, సాగా సురేష్, ముక్తాపురం కృష్ణ, గూడూరు రాజగోపాల్, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అ భాగ్యనగర్

**-మురికి కాలువల దుస్థితి దారిద్రం**
**-కాలువలు ఇలా ఉంటే రోగాలు పెరగవా**
**-పట్టించుకోని అధికార యంత్రాంగం**
**-శానిటరీ సెక్రటరీ జాడే లేదు**





అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, నగరంలోని రెండవ డివిజన్ పరిధిలో ఉన్న భాగ్యనగర్ పరిస్థితి అభాగ్యనగర్ గా మారింది. సమస్యల వలయంలో చిక్కుకున్న భాగ్యనగర్ కనీస వసతులు పారిశు ద్ధ్యం పూర్తిగా లోపించి ప్రజలు నిత్యం ఇబ్బందులకు గురి అవుతున్నారు. అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం, సానిటరీ సెక్రటరీ జాడే లేకపోవడంతో పరిస్థితి దయనీయంగా మారింది. కాలనీలో ఎటు చూసినా అపరిశుభ్రత నెలకొని ఉంది. అధికారులు అటువైపు చూడకపోవడంతో కాలువలలో మురుగు తీయక నిత్యం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ఎటు చూసినా దుర్వాసన వెదజల్లుతూ కాలువలు శుభ్రం చేయకపోవడంతో రోగాలకు నిలయంగా నిత్యం ఇబ్బందులకు దగ్గరగా మారింది.

## సానిటరీ సెక్రటరీ జాడే ఉండదు

గత ప్రభుత్వ హయాంలో సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు ఎంతో మేలు కలిగించాలని చూసిన ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో మాత్రం అత్యంత ఇబ్బందికరంగా మారింది. నగర పరిధిలో ఉన్న రెండవ డివిజన్ లోని భాగ్యనగర్ లో సమస్యలు విలయ తాండవం చేస్తున్న అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ఎటు చూసినా సమస్యలే దర్శనమిస్తున్నాయి. అధికారులు పట్టించుకోకపోవడం సచివాలయ శానిటరీ సెక్రెటరీ జాడ లేకపోవడంతో కాలువలు అపరిశుభ్రతతో నిండిపోయాయి. ఎటు చూసినా కాలువలలో మురికి చెత్త చెదారం పేరుకుపోయి మురుగు నీరు పారకుండా అంతా చెత్త మట్టితో నిండిపోయాయి. దీంతో అక్కడ డయేరియా డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు రోజువారిగా మారిపోయాయి. అక్కడ నివసిస్తున్న ప్రజలు తీవ్ర అవస్థలు పడుతూ ఇబ్బందులు గురవుతున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకుని వాటిని శుభ్రం చేయాలని కోరుతున్నారు.



### మోటార్ వాహన చట్టాలపై

# ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి

**- లాయర్ బాలసుందరి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మోటార్ వాహన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలని లాయర్ బాలసుందరి, హెడ్ కానిస్టేబుల్ పవన్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మోటార్ వాహన చట్టాలపై కోర్టు, పోలీస్ శాఖ ఆదేశాల మేరకు విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బాలసుందరి సురేష్ బాబు హెడ్ కానిస్టేబుల్ పవన్ కుమార్, ఎలక్ట్రానిక్ హెడ్ కళ్యాణి, రాజేష్, ప్రదీప్ లు మోటార్ వాహన చట్టాలపై గల వివరాలను, జరిమానాలను, మోటార్ వాహన చట్టాలను ఉపయోగించుకునే విధానాన్ని వారు వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ టూ వీలర్ వాహనదారులు తప్పక హెల్మెట్ వాడాలని, ఫోర్ వీలర్స్ వారు తప్పక సీటు బెల్టు ధరించాలని, చట్టాలను అతిక్రమిస్తే శిక్షలు భారీగా ఉంటాయని తెలిపారు. సీటు బెల్టు, హెల్మెట్ వాడటం వలన ప్రాణాప్రాయం తప్పుతుందని తెలిపారు. అదేవిధంగా సెల్ ఫోన్ తో మాట్లాడి డ్రైవ్ చేయడం, మద్యం తాగి డ్రై చేయడం లాంటి పనులు చట్టరీత్యా నేరమని తెలిపారు. ఇలా చేస్తే చనిపోయే ప్రమాదాలు కూడా అవకాశాలు ఉంటాయని తెలిపారు. అదేవిధంగా తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని, అలా ఇస్తే అది చట్టరీత్యా నేరం కావడంతో పాటు, వారు డ్రైవింగ్ చేసేటప్పుడు ప్రమాదాలు జరగడంతో పాటు ప్రాణాలు కూడా కోల్పోతారని తెలిపారు. నేటి వాహన చట్టంలో జరిమానాలు అత్యధిక మొత్తములో కలవని వారు వాటి వివరాలను తెలియజేశారు. జూలై నెల అంతా ఈ వాహన చట్టాలపై అందరికీ అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో పాటు ఆధ్యాపకులు కూడా పాల్గొన్నారు.

### ఉచిత ఉజ్వల

# పథకమును సద్వినియోగం చేసుకోండి

**- లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ హెచ్పి గ్యాస్ డీలర్ గోవిందు చౌదరి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్: :** కేంద్ర ప్రభుత్వం చే ప్రకటించబడిన ఉచిత ఉజ్వల గ్యాస్ పథకమును అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ హెచ్.పీ గ్యాస్ డీలర్ గోవిందు చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఉచిత ఉజ్వల పథకం యొక్క వివరాలను కోర్ట్ రోడ్ హెచ్పీ గ్యాస్ కార్యాలయంలో తెలుసుకొనే అవకాశం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చిన నియమ నిబంధనల ప్రకారం ఈ ఉచిత ఉజ్వల పథకం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు నేరుగా మా లక్ష్మీ ఎంటర్ప్రైజెస్ హెచ్పి గ్యాస్ కార్యాలయము నందు లేదా సెల్ నెంబర్ 9742993339 కు గాని 9550692545 కు గాని సంప్రదించవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హత గల వారందరికీ కూడా కేంద్ర ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు.

ఈ కేవైసీ ను నమోదు చేసుకోండి : పట్టణములోని హెచ్పి గ్యాస్ కనెక్షన్ ఉన్న వారందరూ కూడా ఈకే వైసీను తప్పక నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కచ్చితంగా గ్యాస్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సహకరించాలని వారు తెలిపారు.

### నాలుగవ రోజుకు చేరిన

# న్యాయవాదుల నిరాహార దీక్ష



**కదిరి, మేజర్ న్యూస్ :**పట్టణంలోని కోర్టు వద్ద న్యాయవాది రామస్వామి నాయుడు పై జరిగిన దాడిని ఖండిస్తూ ఆపై న్యాయవాదులపైనే అక్రమ కేసులు బనా యించడంపై రిలే నిరా హార దీక్షలను న్యాయ వాదులు చేపట్టారు. వారు చేపట్టిన దీక్షలు శుక్రవారంతో నాల్గవ రోజు చేరాయి. న్యాయవాదులపై దాడి చేయడమే కాకుండా ఆపై అక్రమంగా కేసు లు నమోదు చేయడం చాలా బాధాకరమ న్నారు. న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్షకు న్యాయవాదు లు భైరవ ప్రసాద్, పిడుగు రవీంద్రబాబు, ఫైజుల్లా, సురేంద్ర, వెంకట్రామ్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఇతర న్యాయవాదులు మద్దతు పలికారు.

## నివాళులర్పించిన మాజీ మంత్రి పల్లె



**నల్లచెరువు,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఓరువాయు పంచాయతీ కుమ్మరవాండ్ల పల్లిలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయ కులు కౌలేపల్లి రామ స్వామి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మృతుని స్వగృహంకు చేరుకొని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన రామస్వామి మృతి చాలా భాదాకరం అని, ఆయనతో అన్న అనుబంధాన్ని నెమరువేసు కున్నారు. మండల ఉపాధ్యక్షులు నాగిరెడ్డి, రమణా రెడ్డి, బీసీసంఘం నాయకులు దేవంద్ర గౌడ్, కరుణార్ నాయుడు, ప్రభాకర్ నాయుడు ఉన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి చేయూత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం పట్టణంలో వినాయక నగర్ చెందిన రమేష్ ఇటీవల కాలంలో అనారోగ్యం బాగా లేక మరణించాడు. విషయం తెలుసుకున్న రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ , రక్త బంధం ట్రస్టు టీం సభ్యులు వెంటనే దాతల సహకారంతో 20 కేజీల బియ్యం ప్యాకెట్ తో పాటు ఒక నెల కి సరిపడే సరుకులను మృతుడు రమేష్ ఇంటికి వెళ్లి అతని అమ్మకి శ్రీలతకు అందజేసి అండగా నిలిచారు. ఈ సందర్భంగా రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ , రక్త బంధం ట్రస్టు టీం సభ్యులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ప్రస్తుతం రమేష్ తల్లి శ్రీలత కి కుటుంబ సభ్యుల తోడు ఎవరు లేరనీ, ఆ కుటుంబం బాధని అర్థం చేసుకొని రజిని హెల్పింగ్ హాండ్స్ ట్రస్టు ద్వారా గతంలో రూ. 7000 రూపాయలు ఆర్థిక సాయం అందించామన్నారు. ప్రస్తుతం ఒంటరి మహిళ కాబట్టి ఒక నెలకు సరిపడినంత సరుకులు ఇవ్వడం జరిగిందనీ, భవిష్యత్తులో ఆమెకు అవసరమైన సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజిని హెల్పింగ్ హాండ్స్ చారిటబుల్ ట్రస్ట్ , రక్త సంబంధం ట్రైన్ ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ ,సదానంద కుమార్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## బడి పిల్లల భవిష్యత్తు కాపాడండి..

### ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యంతో అధికారులు కుమ్మక్కయ్యారు.. ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** వ్యాపార కేంద్రాలుగా మారి బడి పిల్లల భవిష్యత్తు నాశనం చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి డిమాండ్ చేశారు. రాప్తాడు మండలం ఎర్రగుంట గ్రామ సమీపంలో గురువారం జరిగిన ఎస్ఆర్కె స్కూల్ బస్సు ప్రమాదానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని శుక్రవారం డిఈఓ కార్యాలయంలో ఏడి నాగరాజును జేఏసీ ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం సమర్పించారు. ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యంతో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై విద్యారంగంలో ప్రమాణాలను గాలికి వదిలేయడం బాధాకరమన్నారు. బస్సు ప్రమాదానికి కారకులైన వారితో పాటు అవినీతికి పాల్పడుతున్న విద్యాశాఖ అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సాకే హరి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జయసి నాయకులు దోన తిమ్మప్ప, కుమార్, రామకృష్ణ, లోకేష్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.



## తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవి దళితులకు కేటాయించాలి

### ఎస్సీ ,ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు మద్దులచెరువు మల్లి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ పదవిని దళితులకు కేటాయించాలని ఎస్సీ, ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెలచెరువు మల్లి డిమాండ్ చేశారు. శుక్రవారం నగరంలోని ఎస్సీ, ఎస్టీ ప్రజాసమాఖ్య జిల్లా ప్రధాన కార్యాలయంలో మీడియా సమావేశంలో మద్దుల చెరువు మల్లి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయలలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రముఖ దేవాలయలకు దళితులను చైర్మన్ గా ఏ ప్రభుత్వం చేయలేదని దళితులను, గిరిజనులను ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారు తప్ప రాష్ట్రంలో ఇప్పటివరకు అనేక చోట్ల దేవాలయాలలో దళిత, గిరిజనులను గుడి లోపలికి రానివ్వకుండా పెత్తందారులు అడ్డుకుంటూ కుల వివక్ష చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ స్పందించి దేవాలయాల ట్రస్టు బోర్డులో దళిత,గిరిజనులకు అత్యున్నత స్థానం కేటాయించాలని కోరారు. దేశంలోనే ప్రముఖ దేవలయాలైన, తిరుమల తిరుపతి దేవస్థానము, శ్రీశైలం, కాణిపాకం, అన్నవరం, విజయవాడ కనకదుర్గమ్మ, దేవాలయాల ట్రస్టు బోర్డుమెంబర్ కాని చైర్మన్ పదవులు కాని దళితులకు కేటాయించాలని ముఖ్యమంత్రి ని ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ప్రజాసమాఖ్య రాష్ట్ర కార్యదర్శి జి.సోమశేఖర్, జిల్లా అధ్యక్షులు మన్నల పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఎస్ఆర్కె పాఠశాల..

### మద్యం సేవించి స్కూల్ బస్సు డ్రైవింగ్ చేసిన పట్టించుకోని యాజమాన్యం..

### జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బస్సులు కండిషన్ లేకున్నా.. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న ఆర్టీవో అధికారులు..

### డీఈఓ కార్యాలయంలో ఏడి నాగరాజుకు ఏఐఎస్ఎఫ్ వినతి...

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని వికలాంగుల కాలనీలో ఉన్న ఎస్ ఆర్ కె పాఠశాల యాజమాన్యం విద్యార్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. స్కూల్ బస్సు డ్రైవర్ మద్యం సేవించినా డ్రైవింగ్ చేసేందుకు అనుమతిచ్చారని.. బస్సు ప్రమాదానికి కారుకులైన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుళాయి స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం డీఈఓ కార్యాలయంలో ఏడి నాగరాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కుల్లాయి స్వామి మాట్లాడుతూ..

ఎస్ ఆర్ కె పాఠశాలనే కాకుండా జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు నడుపుతున్న బస్సులలో చాలావరకు కండిషన్లో లేవన్నారు. ఆర్టీవో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తక్షణమే విద్యాసంస్థల బస్సులు కండిషన్ లో ఉన్నాయా లేదా చెక్ చేయాలన్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడిన ఎస్ఆర్కె పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షురాలు సాయి స్వరూప, నాయకులు రాధా జ్యోతి, పవన్ తారక్ తదితరులు పాల్గొన్నారు.



## రోగులకు వైద్యం అందించడంలో విఫలమైన అత్యవసర చికిత్స విభాగం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అత్యవసర పరిస్థితుల్లో వచ్చిన రోగులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చూపుతున్న సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ లో రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అత్యవసరంగా వచ్చిన రోగులకు స్ట్రక్చర్ లేక ఎమర్జెన్సీ విభాగం నుండి సిటీ స్కాన్ కు గాని లేదా ఎక్రే లకు గాని తీసుకెళ్లాలనుకుంటే చాలాసేపు వేచి ఉండాల్సి వస్తుంది, అలాగే వైద్యం కోసం వచ్చిన రోగులను స్టాంపు కోసమని సంతకాల కోసమని చీటికిమాటికి తిప్పుతున్నారు. అత్యవసరంగా యాక్సిడెంట్లు అయి గాయాలతో వచ్చిన రోగులను కనీసం డ్రెస్సింగ్ చేయడానికి కూడా తగిన సిబ్బంది ఆ విభాగంలో లేరు. ఎమర్జెన్సీగా వచ్చిన రోగులను సరైన సమయానికి వైద్యం అందించడంలో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తా ఉంది. అలాగే ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం ఎంతోమంది వస్తుంటారు అలాంటి చోట కనీస పరిశుభ్రత లేకుండా అలాగే దుర్వాసన వస్తున్న కూడా అ వార్డుని ఎప్పటి కప్పుడు శుభ్రంగా ఉంచడం లేదు. ఇవి అన్ని దృష్టిలో ఉంచుకొని ఎమర్జెన్సీ వార్డులో రోగుల వైద్యం కోసం బెడ్లు, అలాగే రోగులను తరలించడానికి స్ట్రక్చర్లు వార్డ్ బాయ్స్ మరియు అక్కడ సిబ్బందిని పెంచాలని అత్యవసరంలో వచ్చిన రోగులను సరైన సమయానికి చికిత్స అందించే విధంగా చూడాలని ఆర్ సి పి ఐ రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా గా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్ సి పి ఐ జిల్లా కార్యదర్శి సంతోష్,జిల్లా నాయకులు అబ్దుల్ ఆలం,చిన్న, షామీర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు చెక్కా నాగేంద్ర పుట్టినరోజు వేడుకలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వాణిజ్యం విభాగం చెక్కా నాగేంద్ర పుట్టినరోజు వేడుకలు శుక్రవారం అట్టహాసంగా జరిగాయి. ఈ సందర్భంగా టీడీపీ నాయకుల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. చెక్కా నాగేంద్ర ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్‌లో మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కృష్ణకుమార్, మణికంతబాబు, మున్వర్, కరణం సత్య, సజ్జల చెన్నప్ప, హరిప్రసాద్, నూర్‌మహ్మద్, రాజు, బాల, ఎర్రిస్వామి, పోతులయ్య, సాకే శ్రీనివాసులు, చిన్న పోతులయ్య, లింగన్న, వీరప్ప, పెద్ద పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సీనియర్ నాయకుడు లక్ష్మన్న మృతి పై సంతాపం

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** విశ్రాంత ఉపాధ్యాయుడు, ఎస్ టి యు సీనియర్ నాయకులు, కుందుర్పి మండల సిపిఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ పి లక్ష్మన్న మృతి పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. కుందుర్పి మండలంలో పార్టీకి పెద్దన్నలా వ్యవహరించారని, పార్టీ నిర్మాణం, పోరాటాలలో ఆయన ఎంతో విలువైన సలహాలు, సూచనలు అందించాలని కొనియాడారు. లక్ష్మన్న కుటుంబ సభ్యులకు జాఫర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## విద్యార్థులకు సమ దుస్తులు వితరణ



**పరిగి, మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని నేతలపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం దాతలు సమ దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. హిందూపురం పట్టణానికి చెందిన ఈశ్వర్ జువెలరీస్ వ్యవస్థాపకులు కట్టా శ్రీహర్ష కట్టా శ్రీగౌరీ, కట్టా శ్రీవత్స కట్టా చైత్రల చిన్నారి శ్రీఆధ్యా పేరిట వితరణ చేయడం జరిగిందని దాతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీదేవి, శేషాచలం మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహంతేష్, శాసనకోట ప్రధానోపాధ్యాయులు ఆనందరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారులు దాతలను కొనియాడారు. ప్రతి ఒక్కరు పేద పిల్లలకు సహాయ సహకారాలు అందిస్తూ విద్యాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దాతలు కట్టా ఈశ్వర్ జ్యూవెలరీ కుటుంబాన్ని అధికారులు అభినందించారు. దాదాపు 58విద్యార్థులకు సమ దుస్తులు, నోటు పుస్తకాలను దాతల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, కళావతి విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పీర్ల గుడి దగ్గర జరిగే అన్నదానంకు బియ్యం ప్యాకెట్‌ను అందజేసిన వాసగిరి మణికంత



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మొహరం పండుగ సందర్భంగా గుంతకల్లు పట్టణం రాజేంద్రనగర్ పీర్ల చావడి హజరత్ లాల్ సాహెబ్ పీర్ల స్వామి పీర్ల గుడి దగ్గర జరుగు అన్నదాన కార్యక్రమానికి కొణిదెల పవన్ కళ్యాణ్ సేవ స్ఫూర్తితో తన వంతు బాధ్యతగా నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాధ్యుడు వాసగిరి మణికంత బియ్యం ప్యాకెట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్ రాయలసీమ యూత్ అధ్యక్షుడు బుర్ర అఖిల్ రాయల్ మరియు గుడి కమిటీ సభ్యులు, జనసేన జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, కసాపురం సుబ్బయ్య, నాగరాజు, ప్రకాష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణానికి పాటు పడుతున్న జనసేన పార్టీలో అందరం భాగస్వామ్యం అవుదామని జులై 18 నుంచి జులై 28 వరకు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ మహా యజ్ఞం 10రోజులపాటు కొనసాగనున్న నాలుగో విడత సభ్యత్వ నమోదు ప్రతి నియోజకవర్గం నుంచి 50మంది వాలంటీర్లతో నమోదు ప్రక్రియ జరుగునని, సమష్టిగా పవన్ కళ్యాణ్ ఆశయ సాధనకు పని చేద్దామన్నారు. "క్రియాశీలక సభ్యత్వం – భద్రమైన భవితవ్యం" ప్రతి జనసైనికుడు, వీర మహిళ సభ్యత్వ నమోదు చేసుకుని బీమా సదుపాయం పొందేందుకు మీ ప్రాంత పరిధిలో సభ్యత్వ నమోదు చేస్తున్న జనసేన వాలంటీర్‌ను సంప్రదించండన్నారు.

## అస్తమించిన పోరాట యోధుడు కామ్రేడ్ లక్ష్మన్న

### ఉపాధ్యాయుడిగా, ప్రజా ప్రతినిధిగా, ఉద్యమనేతగా ఎనలేనిసేవలు





**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కమ్యూనిస్టు పార్టీ పోరాట యోధుడు, రాజకీయ కురువృద్ధుడు విశ్రాంతత ఉపాధ్యాయులు కామ్రేడ్ పి లక్ష్మణ(90) శుక్రవారం ఉదయం మరణించారు. ఆయన మరణం పట్ల అన్ని రాజకీయ పార్టీల నాయకులు ఆయనకు నివాళులర్పించారు. భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాష్ట్ర సమితి ఆయనకు సంతాపాన్ని తెలియజేస్తూ లేఖను అందించింది. కుందుర్పి మండలంలో మారుమూల ప్రాంతమైన బండమీదపల్లి గ్రామంలో జన్మించిన లక్ష్మన్న మండలంలో అనేక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్ టియు) ఆధ్వర్యంలో ఉద్యమనేతగా అనేక ఉద్యమాలు కొనసాగించారు. తన జీవితాంత నలుగురికి ఆదర్శంగా ఉంటూ, తన చేతనైన సహాయం అందించాలన్న ఆకాంక్షతో పనిచేశారు. తనపిల్లలను లింగబేదం లేకుండా ఉన్నత చదువులు చదివించి ఉన్నత చదువులకు ఆడా, మగా తేడా వద్దని నిరూపించారు. ఉపాధ్యాయవృత్తి నుండి పదవి విరమణ పొందిన లక్ష్మన్న కుందుర్పి మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా అనేక అభివృద్ధికార్యక్రమాలకు అండగా నిలిచారు. తను నమ్ముకున్న కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్లడంలో భాగంగా మండల వ్యాప్తంగా అనేక మంది యువకులను ఎర్రసైనికులుగా తయారు చేశారు. ప్రజానాట్యమండలి ద్వారా అనేకమంది కళాకారులను తయారు చేశారు. తను నమ్మిన సిద్ధాంతానికి కట్టబడి తన జీతం డబ్బులు సైతం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు అందించారు. నాటి కమ్యూనిస్టు యోధులు పిఎస్ శర్మ, బిటి రామప్ప, ఎస్కే ఆంజనేయులు, లింగన్న ఇలాంటి నాయకులతో కలిసి అనేక ఉద్యమాలు చేశారు. పేద ప్రజలు, కార్మిక, కర్షకుల, కోసం వారి సమస్యలను అనేక ఆందోళన కార్యక్రమాల ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి ఆయన ఎనలేని సేవలందించారు. తాను పనిచేసినంత కాలం నిజాయితీగా, మచ్చలేని రాజకీయ నాయకుడిగా, విలువలతో కూడిన రాజకీయాన్ని అందించి భావితరాలకు ఆదర్శంగా నిలిచిన వ్యక్తి. ఆయన మరణం పట్ల కర్ణాటకలోని చెలికేరి కమ్యూనిస్టు పార్టీ సమితి అనంతపురం జిల్లా నుండి కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఆయనకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ లేఖలు పంపించారు.

## రైతు సమస్యల పరిష్కారంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం తగదు

### సిపిఎం, ఏపీ జిల్లా కౌలు రైతు సంఘం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, ఏపీ జిల్లా కౌలు రైతు సంఘం అధ్యక్షులు రంగారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం వారు రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండలంలోని పలు సచివాలయాల్లో సంబంధిత వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు విలేకరులతో మాట్లాడారు. కౌలు రైతుకు భూ యజమాని సంతకం లేకుండా కౌలు రైతు గుర్తింపు కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. రైతులకు తక్షణమే పంటల పెట్టుబడి కింద రూ.20వేల నగదు సాయాన్ని వారి ఖాతాలకు జమ చేయాలని డిమాండ్ చేశారు. 2023 ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు ఏడాదిలో 200రోజులు పనులు కల్పించాలని, రోజు కూలి రూ.600లకు పెంచాలని తెలిపారు. 2023 ఖరీఫ్, రబీ సీజన్లో అన్ని రకాల పంటలు నష్టపోయిన అన్నదాతలకు పంట నష్టపరిహారం అమలు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. విద్యుత్ మోటార్లకు మీటర్లను బిగించేందుకు ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 22 ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకు బ్యాంకుల నుంచి రుణ సదుపాయం కల్పించాలని, వారికి ప్రభుత్వం అందించే అన్ని రకాల వ్యవసాయ పథకాలను వర్తింప చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్నట్లు సిపిఎం నాయకులు తెలిపారు. సంబంధిత వినతి పత్రాలను వేరువేరుగా మోపిడి, చిన్న ముష్టూర్, రాయం పల్లి, నేరమెట్ల సచివాలయాల వద్ద సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మురళి, వీరాంజనేయులు, రవికుమార్, రైతు సంఘం నాయకులు ఇంద్రావతి ఓబులేసు, ఎర్రి స్వామి, ప్రసాద్, వెంకటస్వామి, తిమ్మారెడ్డి, నారాయణరెడ్డి పాల్గొన్నారు.




## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వైజ్ఞానిక శిక్షణా తరగతులు జయప్రదం చేయండి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**

ఈనెల 24, 25 తేదీలలో మదనపల్లి హార్సిలీ హిల్స్లో నిర్వహిస్తున్న ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజారెడ్డి డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అనంతపురం జిల్లా సమితి సమావేశం చిరంజీవి అధ్యక్షతన నీలం రాజశేఖర్ రెడ్డి భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం దిశగా చర్చలు జరపాలన్నారు,పోయిన సమ్మెలో డిమాండ్ చేసిన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదన్నారు,స్థానిక మున్సిపాలిటీల్లో ఈపీఎఫ్, ఈఎస్ఐ సమస్యలు ఎక్కువయ్యాయని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు.పోయిన ప్రభుత్వం ఇంజనీరింగ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచలేదని ఈ ప్రభుత్వమైనా పారశుద్ధ్య కార్మికులతో పాటు ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు ఇవ్వాలన్నారు.ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమ పథకాలు ఇవ్వాలన్నారు.పర్మినెంట్ కార్మికులకు సరెండర్ లీవ్స్ ఎన్ క్యాష్ మెంట్,బకాయి ఉన్న డిఏ లు వెంటనే ఇవ్వాలన్నారు.మున్సిపల్ స్కూల్స్ లో పనిచేస్తున్న స్వీపర్లు,వాచ్మెన్ల కు వేతనాలు పెంచాలనే అనేక సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ నిర్ణయించడానికి ఈ నెల 24,25 తేదీలల్లో మదనపల్లి హార్సిలీహిల్స్ లో జరుగు మున్సిపల్ కార్మికుల వైజ్ఞానిక శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ గౌడ్, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వేణు, కొండయ్య, నాగేంద్రబాబు, నాగరాజు, కుళ్ళాయి రెడ్డి,తిరుమలయ్య, శివకృష్ణ, ఎర్రప్ప, ప్రసాద్, రామాంజి, దేవమ్మ, వాసు, రామాంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పై

# చర్యలు తీసుకోవాలి

**- ఐదు సంవత్స రాల నిధులు ఎక్కడికి వెళ్ళాయో ప్రిన్సిపాల్ సమాధానం చెప్పాలి - విద్యార్థి సంఘ నాయకులు డిమాండ్**

**కదిరిటౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు సంబంధించి ఐదు సంవత్సరాలుగా ఎన్ని నిధులు వచ్చిన మరమ్మతులు, అభివృద్ధి పనులు చేయకుండా ప్రిన్సిపల్ గాలికి వదిలేసారని ఎన్ ఎస్ యు ఐ ఉపేంద్ర, ఆర్ఎస్ వై ఎఫ్ నాయకులు అరుణ్ లు ఆరోపిం చారు. గతంలో ముఖ ద్వారం నేమ్ బోర్డు బిల్డింగ్ మెయింటెనెన్స్ తరగతి గదుల మరమ్మతు విషయంలో ప్రిన్సిపాల్ తెలపగా నిధులు లేవని చెప్పడం జరిగిందన్నారు. రెండు నెలల క్రితం కూడా ఇదే విషయం చెప్పారని ఆరోపించారు. ఐదు సంవత్సరాలుగా కళాశాలకు ఎన్ని నిధులు వచ్చాయని ప్రశ్నిస్తే విద్యార్థి నాయ కులపై అక్రమ కేసులు పెడతామని బెదిరిస్తున్నట్లు విద్యార్థులు సంఘ నాయకులు ఆరోపిం చారు. నిధులు లేవని చెప్పి, ఇటీవల 15 ఏసీలు కొన్నారని తెలిపారు. నిధుల విషయంలో ప్రిన్సిపాల్ పై విచారణ జరిపి అవినీతికి పాల్పడి ఉంటే చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పృధ్వీరాజ్, అవినాష్, జన, భార్గవ, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్

**- తాడిపత్రిలో జూనియర్ కళాశాల మైదానం లో నిర్వహించిన టోర్నమెంట్**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ తాడిపత్రిలో జూనియర్ కళాశాల మైదానం లో నిర్వహించిన టోర్నమెంట్ లో

మొదట అమ్మాయిలు మ్యాచులు మొదటి మ్యాచ్ మోరియా హైస్కూలు, చుక్కలూరు జట్లు శుక్రవారం తలపడ్డాయి . మౌర్య హై స్కూల్ జట్టు విజయం సాధించింది. మౌర్య జట్టులోని హాసిని 40 పరుగులు, మనవిత 36 పరుగులు సాధించారు. రెండో మ్యాచ్ కేజీవీబీ జూటూరు మరియు శ్రీ చైతన్య టెక్నో స్కూల్ తలపడ్డాయి. శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విజయం సాధించింది. శ్రీ చైతన్య జట్టులోని మేఘన 30 పరుగులు సాధించింది. ప్రసాద్ కాన్సెప్ట్ హైస్కూల్ మరియు ప్రకాష్ హై స్కూల్ తలపడ్డాయి. ప్రకాశం హై స్కూల్ జట్టు విజయం సాధించింది. ప్రకాశం స్కూల్ జట్టులోని ఇంద్రాణి 62 పరుగులు సాధించింది . అబ్బాయిల విభాగంలో మొదటి మ్యాచ్ వాగ్దేవి యాడికి స్కూల్ మరియు చీమల వాగు పల్లి తలపడ్డాయి వాగ్దేవి స్కూల్ విజయం సాధించింది . వాగ్దేవి హై స్కూల్ జట్టులోని నవదీప్ 58 పరుగులు సాధించాడు. రెండో మ్యాచ్ జడ్.పి.హెచ్.ఎస్ పెద్దపప్పూరు మరియు జడ్పీహెచ్ఎస్ చిక్కేపల్లి తలపడ్డాయి. పెద్దపప్పూరు విజయం సాధించింది. పెద్దపప్పూరు జట్టులోని మహమ్మద్ షామీర్ 3 వికెట్లు సాధించాడు. మూడో మ్యాచ్ శ్రీవాణి హై స్కూల్ మరియు శ్రీవాణి అప్పర్ మీడియం హై స్కూల్ తడపడ్డాయి. శ్రీవాణి హై స్కూల్ జట్టు విజయం సాధించింది. తదితర జట్ల పీఈటీలు, మధు, గంగప్ప, ఆంజనేయులు, జ్యోతి, వేణు, కపిల్ , చంద్ర, గణేషు, రాఘువ, పాల్గొన్నారు. విజేతలకు ఏ. టి.ఎల్.లలిత, సీనియర్ కోచ్ సాదిక్ వలి ఆర్.డి.టి.క్రికెట్ కోచ్ భార్గవ్ సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

## ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కే.పూలకుంటకు వెళ్ళే దారిలో ప్రమాదకర స్థాయిలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ఉండగా, విద్యుత్ అధికారులు చుట్టూ కంచెను ఏర్పా టు చేశారు. వర్షం కురిస్తే నీరు నిల్వ ఉండే ప్రదేశం లో ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో ఆ దారి. గుండా వెళ్లే ప్రయా ణికులు నిరంతరం భయ బ్రాంతులుకు గురవుతున్నారు. శుక్రవారం విద్యుత్ అధికారులు చేసిన పనికి ఆ ప్రా%శీ%త ప్రజలు వారికి ధన్యవాద ములు తెలిపారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో గల వారికి కూడా కంచే ఏర్పాటు చేసే విధంగా చూడా లని గ్రామస్తులు విన్న విన్నవించుకుంటున్నారు.







# నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

## - జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** భారీ వర్షాల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నుంచి వరదలు మరియు భారీ వర్షాల విపత్తు నిర్వహణపై వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్ లు, మండల అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఈ నేపథ్యంలో ఆయా శాఖల అధికారులు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండి అందరూ ఉద్యోగులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల కారణంగా రెవెన్యూ శాఖ డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులందరినీ అప్రమత్తంగా ఉండేలా శిధిలావస్థలో ఉన్న భవనాలను, పాఠశాలలను గుర్తించి, ఆ ప్రదేశంలో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఎత్తైన ప్రదేశాలను సురక్షితమైన ప్రదేశాలను ముందుగానే గుర్తించి వారిని గురించి విధంగా ముందు జాగ్రత్త ఏర్పాట్లను చేసుకోవాలని తెలిపారు. గ్రామ పరిధిలో ఉన్న వాగులు, వంకలు ప్రవాహతీవ్రతను ముందుగానే గుర్తించి ఎటువంటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్త చర్యలుగా వీఆర్వో, వీఆర్ఏ ఇతర మండల పంచాయతీ శాఖల అధికారుల పరిధిలో దండోరా రూపంలో ఎప్పటికప్పుడు ప్రజల్ని అప్రమత్తం చేసే విధంగా చూడాలన్నారు. ప్రతిరోజు వర్షపాత నమోదును ఎప్పటికప్పుడు మండల జిల్లా స్థాయిలో తెలిసే విధంగా చూడాలని సంబంధిత శాఖను ఆదేశించారు. భారీ వర్షం కారణంగా పశువులు, గొర్రెలు, మేకలను వాగులు వంకలు దాటే సమయంలో పైనుండి వరద నీరుని ప్రవహించే ప్రదేశాలలో వెళ్లకుండా పశువుల కాపర్లు చూసే విధంగా వారికి అవగాహన కల్పించేలా గ్రామస్థాయి వ్యవసాయ అధికారులు పనిచేయాలన్నారు. కోతకు వచ్చిన పంటలను వాయిదా వేసుకునేలా, పండించిన ధాన్యాన్ని భద్రపరిచే విధంగా రైతులకు మండల, జిల్లాస్థాయిలో ఉన్నటువంటి అధికారులు అవగాహన కల్పించి ఎలాంటి పంట నష్టం జరగకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. కుంటలు, చెరువులు 80 శాతం నిండిన చెరువులను గుర్తించి ఇరిగేషన్ శాఖ వారు పర్యవేక్షణ గుర్తించి జిల్లా స్థాయి అధికారులకు సమాచారాన్ని చేరవేయాలని, అలాగే ఆ చెరువులకు గండి ప్రదేశాలను గుర్తించి, ఇసుక బస్తాలను ముందు జాగ్రత్తగా చర్యల ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. అన్ని రిజర్వాయర్ లలో నీటి నిల్వలపై నిత్యం పర్యవేక్షణ చేయాలన్నారు. ఆరోగ్యశాఖ వారిని జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండేలా చూడాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటిని అరికట్టుటకు తగు జాగ్రత్తలు తీసుకొని మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, పంచాయితీ శాఖ ఇతర శాఖల వారితో సమన్వయం చేసుకొని అందరికీ అందుబాటులో ఉండే విధంగా ప్రజలను అప్రమత్తం చేస్తూ, వారికి కావలసిన మందులు ఉండేలా చూడాలన్నారు. పాఠశాలలలో, పాత భవనాలను గుర్తించి పిల్లలకు సురక్షితంగా ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో విద్యుత్ సరఫరా సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే దాని పరిష్కరించే విధంగా చూడాలన్నారు. మండల, గ్రామ పరిధిలోని లోతట్టు ప్రాంతాలను, వాగులు, వంకలు సమస్యాత్మకమైన ప్రదేశాలను గుర్తించే విధంగా మండల గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నివేదికలను సంబంధిత పై అధికారులకు చేయాలన్నారు. మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా కావలసిన ఏర్పాట్లను, కావలసిన పరికరాలను, ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని పోలీసు, అగ్నిమాపక అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ మేఘస్వరూప్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, సెబ్ అడిషినల్ ఎస్పీ రామకృష్ణ, ఆర్డీఎంఏ పివిఎస్ఎన్.మూర్తి, డిపిఓ ప్రభాకర్ రావు, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డిటిసి వీర్రాజు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ఎహసాన్ భాష, కలెక్టరేట్ ఏవో అంజన్ బాబు, పశుసంవర్ధక శాఖ జెడి సుబ్రహ్మణ్యం, హార్టికల్చర్ డిడి ఫిరోజ్ ఖాన్, జెడ్పి డిప్యూటీ సిఈఓ లలితా బాయి, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, డిపిఎం ఆనంద్, పబ్లిక్ హెల్త్ ఈఈ సతీష్ చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# గాలివానల విపత్తును ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండండి

## - తహశీల్దార్ ఇందిరారాణి

**కనేకల్లు, మేజర్ న్యూస్ :**

శుక్రవారం నుండి వారం రోజులు వరకు గాలులు అధిక వర్షపాతం నమోదు అవుతుందని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఇందిరారాణి ప్రజలకు పిలుపునిచ్చారు. కనేకల్ తహసిల్దార్ కార్యాలయం నందు అత్యవసర సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయ సిబ్బందిని అధికారులను అప్రమత్తంగా ఉండాలని తాసిల్దార్ ఇంద్రరాణి తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఇంద్రరాణి ఎంపీడీవో గూడెన్న మాట్లాడుతూ శుక్రవారం నుండి మొదలుకొని భయంకరమైన ఈదురుగాలులు వర్షాలు ఉన్నాయని తెలిపారు. కలెక్టర్ ఆదేశాలు మేరకు విపత్తుల సంభవిస్తే అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు వారి పాడిపంటలు నుండి మరియు ఇంకా పాత ఇల్లు గుడిసెలు పాఠశాలలు గొర్రెలు పశువులకు ఎలాంటి పంటలకు కూడా నష్టం జరగకుండా ఉండేందుకు అన్ని గ్రామాలోను దండోరా వేయించి ప్రజలకు తెలియజేయాలని తెలిపారు. అలాగే చెరువులకు కాలువలకు గండి పడిన వెంటనే అధికారులకు తెలుపాలని అన్నారు. సెలవులపైన వెళ్లిన ప్రభుత్వ అధికారులు వెంటనే వారి వారి విధులకు హాజరు కావాలని తహసిల్దార్ ఇంద్రరాణి ఆదేశాలను జారీ చేశారు. ఎక్కడైనా ప్రమాదం ఎటువంటి సంఘటనలు జరిగిన వెంటనే మీ దగ్గరలో ఉన్న అధికారులను తెలియజేయాలని తెలిపారు. ఈ భారీ గాలి వర్షాల కారణంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ అందరూ అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ ఎంపీడీవో తెలిపారు. ఈ గాలి వర్షాలు కారణంగా ఎలాంటి ఇబ్బందులు పడుతున్న ప్రజలు వెంటనే అధికారులకు తెలియజేయునన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయ సిబ్బందికి ఈ గాలివాన విపత్తు సంభవిస్తే అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



### గంగవరం ఆవులన్న గ్రామాలలో

# ముగిసిన మొహరం వేడుకలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల కేంద్రంలోని ఆవులన్న గంగవరం గ్రామలలో శుక్రవారం ఘనంగా మొహరం వేడుకలు ముగిసాయి. గురువారం పీర్ల చావడిలో పెద్ద సరిగెత్తు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేకంగా అలంకరించి పీర్లను భక్తులు దర్శించుకున్నారు. సాయంత్రం భక్తులు మొక్కుబడులతో మేళాలు తప్పెట్లతో బెల్లపు పానకాలు చక్కెర చదివింపులు చదివించి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు మొక్కలు ఉన్నవారు స్వామివారికి వారి సరితూకం చక్కెర చదివించుకున్నారు. అనంతరం అగ్నిగుండంలో పెద్ద పెద్ద వృక్షాలు మొద్దులు వేసి మొక్కులు తీర్చుకున్నారు. గురువారం తెల్లవారుజామున పీర్ల అగ్నిగుండంలోకి ప్రవేశం అనంతరం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పీర్లను దర్శించుకున్నారు. శుక్రవారం సాయంత్రం పీర్ల స్వాములను పురవీధుల ఊరేగించారు. జల్దీ కార్యక్రమానికి విశేష జన వాహిని మధ్య ఫీర్ల దేవుళ్ళు ముందుకు సాగారు. యువకులు తప్పెట్లతో సావు సేన్ దువ్ సేన్ అంటూ ఈలలు వేస్తూ చిందులు వేస్తూ ఉత్సాహంగా ఎగరడం జరిగింది. పీర్లు జలధికి తరలి వెళ్లడంతో వైభవంగా మొహరం వేడుకలు ముగిసాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ శివ పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

### దోమల వ్యాప్తి నియంత్రణకు

# పకడ్బందీ చర్యలు



మురికి నీటి కుంటల్లో గంబూ షియా చేప పిల్లలను వదిలిన అధికారులు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల ఉధృతి నియంత్రణే లక్ష్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సమన్వయంతో తమ వంతు విధులు నిర్వర్తించాలని ఎంపీడీవో సుబ్బరాజు, పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. శుక్రవారం డ్రై డే, ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా అధికారులు దోమల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పట్టణంలోని మురికి నీటి కుంటల్లో గంబుషియా చేప పిల్లలను వదిలారు. దోమల లార్వా వృద్ధి చెందే మంచినీటి కుంటల్లో వదిలేందుకు అనంతపురం పిసిరీస్ కార్యాలయం నుంచి సుమారు 20వేల గంబుషియా చేప పిల్లలను తెచ్చినట్లు ఎంపీడీవో సుబ్బరాజు తెలిపారు. డెంగ్యూ, మలేరియా, డయేరియా, చికెన్ గునియా లాంటి విష జ్వరాలు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. పట్టణంలోని జైన బి దర్గా చిన్న చెరువు, మల్లేశ్వర స్వామి ఆలయం జోగప్ప కట్ట వద్ద ఉన్న కుంటలో గంబుషియా చేప పిల్లలను వదిలారు. విష జ్వరాల ప్రజల కుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. రోగాలు ప్రబలకుండా కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమలు కుట్టకుండా ప్రతి ఒక్కరు రాత్రిపూట దోమతెరలు వాడాలని సూచించారు. పట్టణంలో డెంగ్యూ నియంత్రణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ వినీత, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డి, మండల పరిషత్ పరిపాలనాధికారి జయరాములు, వైద్య ఆరోగ్య సిబ్బంది, గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

### సమగ్ర శిక్ష సీఎంఓ పై

# చర్యలు తీసుకోవాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఉపాధ్యాయ భవనంలో శుక్రవారం సాయంత్రం ఎంఈఓ-2 సంఘం నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు హెచ్ గురు ప్రసాద్, రాష్ట్ర సలహాదారులు హెచ్.రామచంద్ర మాట్లాడుతూ అనంతపురం జిల్లా ఎంఈఓ- 2 అసోసియేషన్ పక్షాన స్టూడెంట్ కిట్ రవాణా చార్జీలు,ఇతర అలవెన్స్ లకు చెందిన మొత్తాన్ని మొదటి నుంచి ఈ విధులు నిర్వహిస్తున్న ఎంఈఓ-2 లకు వేయకపోవడం బాధాకరమన్నారు. దీనిపై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ కూడా స్పందించక పోవడం బాధాకరమన్నారు. ఎంఈఓ-1 మరియు ఎంఈఓ-2ల మధ్య విభేదాలు సృష్టించేలాగా అసిస్టెంట్ సిఎంఓ గోపాలకృష్ణ వ్యవహార శైలి ఉండటాన్ని సంగం పక్షాన ఖండిస్తున్నామన్నారు. గత సంవత్సర కాలంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంఈఓ- 2లుగా నియమితులైన మాకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ, ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.

కానీ జిల్లా స్థాయిలో సెక్టోరల్ అధికారులుగా ఉన్న కొందరు ఎంఈఓ-1 మరియు ఎంఈఓ- 2 ల మధ్య విభేదాలు సృష్టిస్తూ, వారి విధులను సరిగా నిర్వర్తించకుండా ఎంఈఓ-2 ల పట్ల అమర్యాదగాను ప్రవర్తిస్తూ, పలు అవమానాలకు గురి చేయడం జరుగుతుందన్నారు. స్టూడెంట్ కిట్ రవాణా చార్జీలు రెండు నెలల కిందట రిలీజ్ అయినప్పటికీ కూడా, ఈ జిల్లాలో ఆలస్యంగా రిలీజ్ చేయడమే కాకుండా, సొంత ఖర్చులతో రవాణా చార్జీలు పెట్టుకున్న ఎంఈఓ- 2 ల అకౌంట్లో కాకుండా ఎంఈఓ- 1 ల అకౌంట్లకు వేయడంలో సీఎంఓ నిర్లక్ష్య వైఖరి నిరసించడం జరుగుతుందన్నారు.

రాష్ట్రంలో ఇప్పటికీ 15 జిల్లాలలో ఎంఈఓబి2 ల అకౌంట్ లకే స్టూడెంట్ కిట్ రవాణా చార్జీలు ట జమ అయిన సమాచారాన్ని కూడా అసిస్టెంట్ సీఎంఓ కి ఇచ్చినప్పటికీ కూడా నిర్లక్ష్యం ప్రదర్శించడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో గతంలో హెడ్మాస్టర్లు, మండల విద్యాశాఖ అధికారులు సెక్టార్ ఆఫీసర్ గా ఉన్నప్పుడు ఏవైనా రిప్రజెంటేషన్లు వస్తే వాటిని పరిశీలించి జిల్లా అధికారులతో మాట్లాడి ,సమన్వయం చేసేవారని ,కానీ ప్రస్తుతం ఉన్నటువంటి సీఎంవో స్టూడెంట్ కిట్ సరఫరా లో ఎంఈఓ-2 లను ప్రతి విషయంలోనూ టార్గెట్ చేస్తూ అన్ని సప్లై కావడంలో ఎంఈఓ- 2 లు మాత్రమే చేయాలని టెలికాన్ఫరెన్స్ లోను, మెసేజ్లు రూపంలోనూ తెలుపుతూ రావడం జరిగిందన్నారు. గత మాసంలో ట్రాన్స్ పోర్ట్ అలవెన్స్ త్వరగా మంజూరు చేయాలని, అది కూడా ఎంఈఓ-2 ల అకౌంట్ కే మంజూరు చేయాలని సంఘ పక్షాన కోరినప్పటికీ అధికారులు సానుకూలంగా స్పందించారని ,కానీ ఫైల్ ప్రాసెస్ విషయంలో ఎక్కడా ఎంఈఓ-2 ల పాత్రను చూపించకుండా ఎంఈఓ-1ల అకౌంట్ కి గురువారం రాత్రి జమ చేయడం జరిగిందన్నారు.

మొదటి నుంచి రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన ఉత్తర్వులులో ఎంఈఓ-2 లు స్టూడెంట్ కిట్ వ్యవహారంలో చైర్మన్ గా ఉండి పూర్తిస్థాయిలో చేయాలని వచ్చిన ఉత్తర్వులను సీఎంఓ అధికారులకు సరిగా వివరించకపోవడం, అధికారులను పక్కదారి పట్టించి ఎంఈఓ-1ల అకౌంట్లకు వేయించడం జరిగిందన్నారు. కాబట్టి అసిస్టెంట్ సీఎంవో పైన ఈ స్టూడెంట్ కిట్ వ్యవహారంలో తగిన చర్యలు తీసుకోవాలని, మరి ఇలాంటి వి పునరావృతం కాకుండా ఇతన్ని విధుల నుంచి తొలగించాలని ఏపీ ఎంఈఓ- 2 అసోసియేషన్ అనంతపురం జిల్లా పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎంఈఓ- 2 అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు భవాని శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారపరెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు లింగా నాయక్ మరియు ఎంఈఓ- 2 లు మనోహర, ఓబుళపతి ,హరికృష్ణ సనవర్ భాష తదితరులు పాల్గొన్నారు.

### పంటల పెట్టుబడి సాయం రూ.20వేల హామీని వెంటనే అమలు చేయాలి

### ఉరవకొండ కాంగ్రెస్ పార్టీ డిమాండ్




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గత సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా తెదేపా కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతులకు పంటల పెట్టుబడి కింద రూ.20వేల నగదు సాయాన్ని అన్నదాతల ఖాతాల్లో జమ చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్ల ఆంజనేయులు, ఇంద్రావతి ఓబులేసు, సోనియా సీనా డిమాండ్ చేశారు. శుక్రవారం సంబంధిత వినతి పత్రాన్ని ఉరవకొండ ఉప తహశీల్దార్ హరిప్రసాద్‌కు అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ సాగు అదును పరిస్థితులు దాటిపోతున్నాయని గుర్తు చేశారు. చివరి అదును కు ఆశించిన మేరకు వర్షాలు కురిస్తే పంటల సాగుకు విత్తనాలు, ఎరువులు రైతులు సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పంటల పెట్టుబడి సాయం కింద రూ.20వేల నగదును రైతుల ఖాతాలకు తక్షణమే జమ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రైతులకు రూ,2లక్షల రుణమాఫీ అమలు చేయడంతో రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. రైతు రుణమాఫీ దేశంలో ఒక కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. రైతులకు కందులు, పెసలు, జొన్నలు, అలసంద, ఉలువ లాంటి చిరుధాన్యాలను ఉచితంగా అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బ్యాళ్ళ శివ ప్రసాద్, పి ఏ సుహాబ్, ఎం మురళి, శివ ప్రసాద్, సుధాకర్, పందికుంట శ్రీకాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.



### ఆముదం, వేరుశెనగ,

# కంది పంట పొలాలను పరిశీలన...

**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండలం పి. నారాయణ పురం గ్రామం లోని జూన్,నెల ఆఖరి వారంలో విత్తినఆముదం పొలాలను మండల వ్యవసాయ అధికారి విజయకుమార్ రైతులతో కలసి పరిశీలించారు. జులై నెలలో ఆశించిన స్థాయిలో వర్షాలు పడక ఆముదం,కంది, వేరుసెనగ పంట పొలాలు యందు,మొక్కల పెరుగుదల ఆశించిన స్థాయిలో లేదని గమనించారు. కానీ వాతావరణ శాఖ శుక్ర, శని వారాల్లోభారీ వర్షాలు కురుస్తుయని ముందస్తు సూచన వున్నది. ఒక వేళ వర్షాభావం ఇలాగే కొనసాగితే

ఖరీఫ్ లో సాగుచేసిన ఆముదం, వేరుశెనగ, కంది మొదలగు పంటల సాధారణ పెరుగుదలకు గాను

19:19:19

10 గ్రామ్ లీటరు నీటికి గాని, పొటాసియం నైట్రేట్ 5 గ్రాములలీటరు

నీటికి కలిపి మొక్కలు బాగా తడిచేల పిచికారీ చేస్తే వర్షాలు పడేవరకు మొక్కలు వారం రోజుల వరకూ వాడ పోకుండ కాపాడు కోవచ్చని రైతులకు తెలియజేశామన్నారు . అలాగే ఆకుతినే పచ్చ పురుగులను కూడా గమనించి వీటి నివారణకు అసిఫేట్ పొడి మందును 1.5 గ్రామలీటరు నీటికి లేదా క్లోరో పైరిఫాస్ మందును 2 మిల్లి1 లీటర్

200 లీటర్ల నీటిలో 400 మిల్లి మందు ను కలిపి మొక్కలు బాగ తడిచేటట్లు పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, వి హెచ్ ఏ ప్రమోద్ సాయి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తల్లి అయిన యువతికి
# ప్రియుడితో వివాహం

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని మురడి హనుమాపురం గ్రామంలో మొన్నటి రోజు పుష్పవతి అనే యువతి వివాహం కాకుండా గర్భం దాల్చి గత మంగళవారం రాయదుర్గం ప్రభుత్వ హాస్పిటల్లో ఆడపిల్లకి జన్మనిచ్చిన సంగతి తెలిసిందే. తదనంతరం గ్రామంలో పెద్దలు ప్రేమికుడు తరపున కుటుంబ సభ్యులు పంచాయితీ చేసి మంజునాథకు మరియు పుష్పావతి కు కుటుంబ పెద్దల అంగీకారంతో శుక్రవారం రాయదుర్గం లక్ష్మీనరసింహస్వామి కళ్యాణమండ పంలో హనుమాపురం గ్రామ పెద్దల సమక్షంలో వివాహం జరిగిందని ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

# సీఐ గణేష్ ఓవర్ యాక్షన్..

## హత్యకు సంబంధం లేకపోయినా ఉద్దేశపూర్వకంగానే పెద్ద పులికేసి పేరు ను ఎఫ్ఐఆర్లో చేర్చారు..

### తొలగించని పక్షంలో న్యాయపోరాటం చేస్తాం...

### టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్



**అనంతపురం మేజర్ న్యూస్ :** గుంతకల్ లో ఇటీవల చిన్న పులికేసి తన భార్యను హత మార్చాడు. అయితే చిన్న పులికేసి అన్న పైన పెద్ద పులికేసి యాదవ్ను వారి తల్లిదండ్రులను అన్యాయంగా పట్టణ సీఐ గణేష్ సరైన విచారణ చేయకుండా ఈ కేసులో ఇరికించారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, పట్టణ అధ్యక్షులు ఆనంద్, లీగల్ అడ్వైజర్ కృష్ణారెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ కురుబ నారాయణస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఆమ్లెట్ మస్తాన్ లు అన్నారు. కావున వారి పేర్లను ఎఫ్ఐఆర్ నుండి తొలగించాలన్నారు. లేనిపక్షంలో సీఐ గణేష్ పై న్యాయ పోరాటం చేస్తామని వారు స్పష్టం చేశారు.

# పాఠశాల విద్యాశాఖ వెంటనే అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేయాలి..

### పదవీ విరమణ ద్వారా ఏర్పడిన మరియు ఇతర ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలి..

### నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మాగంటి శ్రీనివాసరావు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పాఠశాలలు ప్రారంభమై దాదాపు 40 రోజులు కావస్తున్నప్పటికీ ఇంకా అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేయకపోవడం భావ్యం కాదని వెంటనే అకాడమిక్ క్యాలెండర్ ను విడుదల చేయాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాస్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన టోఫెల్ బోధన ఎవరు బోధిస్తారు. తెలుగు మీడియం కొనసాగిస్తారా లేదా, 117 జీవో రద్దు పై ప్రభుత్వ వైఖరి గత ప్రభుత్వం కొత్తగా ఏర్పరిచిన కో ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్లస్ పాఠశాలల్లో అధ్యాపకుల నియామకంపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వెంటనే హై స్కూల్ ప్లస్ కో ఎడ్యుకేషన్ కళాశాలలో బోధన కొరకు అర్హులైన పాఠశాల సహాయకులకు పదోన్నతి ద్వారా భర్తీ చేయాలని అదేవిధంగా ఈ సంవత్సరం జనవరి నుంచి పదవి విరమణ ద్వారా ఇతర కారణాల ద్వారా ఏర్పడిన ఖాళీలలో విద్యాబోధన కుంటు పడకుండా అర్హులైన ఎస్ జి టి లకు స్కూల్ అసిస్టెంట్లుగా, స్కూల్ అసిస్టెంట్లకు ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతులు నెలవారీగా కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇతర శాఖల మాదిరి కాకుండా పాఠశాల విద్యాశాఖలో నిరంతర పర్యవేక్షణ అవసరమని సత్వర నిర్ణయాలు విద్యార్థుల సంక్షేమం కొరకు తీసుకోవాల్సిన అవసరం ఉందని కావున విద్యా సంవత్సరం ప్రారంభమై ఇప్పటికే చాలా కాలం అయినందున ప్రభుత్వ నిర్ణయాలను ప్రకటించి తదగనుగుణంగా పాఠశాల విద్యా కాలెండర్ను త్వరలో విడుదల చేయాలని కరణం హరికృష్ణ ప్రభుత్వాన్ని కోరారు.

## వీరన్న పల్లెలో

# 150 మామిడి చెట్లు నరికివేత



**తాడిపత్రి మేజర్ న్యూస్: :** పెద్దవడుగూరు మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామానికి చెందిన జెసి అనుచరుడు రైతు రెడ్డప్ప రెడ్డికి చెందిన 150 మామిడి చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికి వేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శుక్రవారం వీరన్న పల్లి గ్రామంలో ఉన్న రైతు రెడ్డప్ప రెడ్డి తోట వద్దకు చేరుకుని పరామర్శించారు. జరిగిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యాయం చేస్తామని భరోసా కల్పించారు.



## సచివాలయ ఉద్యోగుల
# సమస్యలను పరిష్కరించాలి..

### 28న అనంతలో సమావేశం.. సచివాలయ ఉద్యోగులందరూ హాజరుకావాలని నేతల పిలుపు

**కూడేరు మేజర్ న్యూస్ :** గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న జిల్లా కేంద్రమైన అనంతపురంలో సమావేశం నిర్వహించనున్నట్లు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం వి డబ్ల్యూ ఎస్ జి ఈ ఏ రాష్ట్ర సహా అధ్యక్షులు ఎం కె వరప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి వి లక్ష్మి నారాయణ తెలిపారు. శుక్రవారం కోడేరు మండల కేంద్రం గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులతో కలిసి వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఈ సమావేశానికి హాజరు కావాలని.. కార్యదర్శులు ముందడుగు వేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా సహాధ్యక్షుడు శివశంకర్, ఉపాధ్యక్షులు మహేష్ చిరంజీవి, కూడేరు మండల కమిటీ నాయకులు ప్రవీణ్, నరేంద్ర, సురేష్ షరీఫ్ యాస్మిన్ అనిత తదితరులు పాల్గొన్నారు.